

నరసరావుపేటలోని స్టేడియం వద్ద నాటి అన్న క్యాంటీన్(పాత చిత్రం)

అన్న క్యాంటీన్లకు పునర్వైభవం

- పునరుద్ధరణ పనులు చేపట్టిన పురపాలక సంఘాలు
- త్వరలోనే మళ్లీ రూ.5కే అల్పాహారం, రూ.5కే భోజనం
- పేదలకు ఆహార భద్రత కల్పించనున్న కూటమి ప్రభుత్వం



నరసరావుపేటలోని స్టేడియం వద్ద అన్న క్యాంటీన్ నేటి దుస్థితి



నేడు అన్న క్యాంటీన్ లోపల పరిస్థితి



నరసరావుపేట, జూన్15 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల హామీని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. పేదలకు ఆహార భద్రత కల్పించేందుకు అన్న క్యాంటీన్‌లను మళ్లీ నిర్వహించనుంది. రూ.5కే భోజనం.. అల్పాహారం లభించే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయి. రానున్న వంద రోజుల్లో పేదలకు ఆహారం అందించే దిశగా ప్రభుత్వం చురుగ్గా ఏర్పాట్లు చేస్తోంది. అన్న క్యాంటీన్‌లు పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో పేదలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ విధ్వం సంలో శిథిలమైన అన్న క్యాంటీన్‌ల పురుద్ధరణ కు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న అన్న క్యాంటిన్‌లను పురపాలక సంఘ అధికారులు శనివారం స్వాధీన పరచుకున్నారు. పునరుద్ధరణ పనులను ప్రారంభించారు.

క్యాంటీన్‌ల ప్రాంగణాలు పిచ్చిమొక్కలు, దుమ్ముతో నిండిపోయాయి. వీటిని శుభ్రపరిచే పనులు నిర్వహిస్తున్నారు. గతంలో క్యాంటీన్ నిర్వహణకు వినియోగించిన ఫర్నిచర్ చాలాచోట్ల మాయమైంది. ఫ్యాన్‌లు కూడా అపహరించారు. క్యాంటీన్‌ల అద్దాలను ధ్వంసం చేశారు. క్యాంటీన్‌ల రూపురేఖలు మారిపోయాయి. పురపాలక సంఘ అధికారులు క్యాంటీన్‌లను శుభ్రపరిచే పనులు చేపట్టారు. అన్న క్యాంటీన్‌లకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. ఈ మేరకు పురపాలక సంఘాలు పనులు నిర్వహించనున్నాయి.



అన్న క్యాంటీన్‌లో ఆహారం పంపిణీ ఏర్పాట్లు (పాత చిత్రం)

వివిధ శాఖల అధీనంలో

ఉన్న క్యాంటీన్ భవనాలను మునిసిపాల్టీలు స్వాధీనం చేసుకున్నాయి. నరసరావుపేటలోని ఒక క్యాంటీన్ భవనంలో కళాక్షేత్రం ఏర్పాటు చేశారు. దీనిని ఖాళీ చేయించి భవనాన్ని మునిసిపాల్టీ స్వాధీనం చేసుకుంది. మునిసిపల్ కమిషనర్‌లు క్యాంటీన్ భవనాలను పరిశీలించి తాజా పరిస్థితి, ఫర్నిచర్, పరికరాలు తదితర అంశాలపై ప్రాథమిక నివేదికను రూపొందించారు. క్యాంటీన్‌ల పునరుద్ధరణకు పాత డిజైన్ ప్రకారం భవనంలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి మునిసిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు అంచనాలను సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ ప్రక్రియను మునిసిపాల్టీలు ప్రారంభించాయి. రానున్న వంద రోజుల్లో అన్న క్యాంటీన్‌లను ప్రారంభించేందుకు ప్రభుత్వ ఏర్పాటు చేస్తోంది.

ప్రభుత్వం పేదలకు అన్న క్యాంటీన్‌ల ద్వారా ఆహార భద్రత కల్పించేందుకు తెలుగుదేశం నిర్వహించిన అన్న క్యాంటీన్‌లను ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం పాడుబెట్టింది. కనీసం వీటికి భద్రత కూడా కల్పించలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అన్న క్యాంటీన్‌లకు పూర్వవైభవం త్వరలోనే సంతరించుకోనుంది. పేదలకు రూ.5కే అల్పాహారం, అదే ధరకు భోజనం అన్న క్యాంటీన్‌ల ద్వారా అందించనున్నారు. గతంలో అక్షయపాత్ర ఫౌండేషన్ క్యాంటీన్‌లో భోజనం పంపిణీ చేసింది. జిల్లాలోని క్యాంటీన్‌ల ద్వారా ఒక్కో చోట ఐదు వందల మంది కి అల్పాహారం, భోజనం క్యాంటీన్‌ల ద్వారా అందించారు. రుచికరమైన భోజ నం, అల్పాహారం రూ.5కే అందించారు. అల్పాహారం ఇడ్లీ, పూరి, ఉప్మా ఇలా రోజుకో రకం క్యాంటీన్ లో ఏర్పాటు చేశారు. భోజనం ఒక కూర, సాంబారు, పెరుగు, రైస్ వడ్డించారు. రూ.15 చెల్లిస్తే ఒక రోజుకు సరిపడా అల్పాహారం, భోజనం క్యాంటీన్ ద్వారా లభించేది. ఒక్కో క్యాంటీన్ సుమారు రూ.39 లక్షల వ్యయంతో నాడు నిర్మించారు.

గ్రానైట్ గగ్గోలు



వేమవరం : గ్రానైట్ ఫ్యాక్టరీల వద్ద అమ్మకాలకు సిద్ధంగా ఉన్న హద్దు రాళ్లు

ఫ్యాక్టరీల్లో పేరుకుపోయిన జగనన్న హద్దు రాళ్లు

- గతంలో ఒత్తిడి తెచ్చి తయారు చేయించిన అధికారులు
- టీడీపీ అధికారంలోకి రావడంతో రాళ్ల గతి ఏమిటని ఆందోళన
- ఏపీఎండీసీని నమ్మి నష్టపోయామని యాజమాన్యాల ఆవేదన
- సీఎం చంద్రబాబును కలిసేందుకు ఫ్యాక్టరీల యజమానుల సిద్ధం



బల్లికురవ, జూన్ 15: గత వైసీపీ ప్రభుత్వం ఆర్భాటంగా చేపట్టిన వైఎస్ ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకం గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానుల పాలిట శాపంలా మారింది. పంట భూములను సర్వే చేసి వాటికి హద్దులు ఏర్పాటు చేసేందుకు అవసరమని బలవంతంగా లక్షలు వెచ్చించి హద్దు రాళ్లను తయారు చేయించారు. అయితే వీటిని వైసీపీ ప్రభుత్వం కొను గోలు చేయకపోవడంతో గ్రానైట్ పరిశ్రమలు సంక్షోభంలోకి వెళ్లాయి. ప్రస్తుతం ప్రభుత్వం మారిన నేపథ్యంలో భూరక్ష హద్దు రాళ్లు గుది బండలా మారాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో ఫ్యాక్టరీకి గతంలో టార్గెట్లు ఇచ్చి మరీ రాళ్లను కట్ చేయించారని తెలిపారు. బల్లికురవ, మార్టురు మండలాల్లోని గ్రానైట్ ఫ్యాక్టరీల్లో మూడేళ్లుగా హద్దు రాళ్లను తయారు చేయించింది. ఒక్కో రాయికి రూ.300 వంతున చెల్లిం చేలా ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలెప్‌మెంట్ కార్పొ రేషన్ (ఏపీఎండీసీ) ద్వారా కాంట్రాక్టు పొందిన వారు ఫ్యాక్టరీల యజమానులతో ఒప్పందం చేసుకున్నారు. మొదట్లో తమకు గిట్టుబాటు కావడం లేదని అడ్డం తిరగ్గా ఆ కాంట్రాక్టరు అధికార్లతో బెదిరించి రాళ్ల తయా రు చేయించారు. ఈ పరిస్థితుల్లో ప్రత్యేకంగా పెట్టు బడులు పెట్టిన యాజమానులు హద్దు రాళ్లు తయారు చేసి, వాటిపై జగనన్న భూరక్ష అని పేరు ముద్రించి అందించారు. మొదట్లో కొంత ఆలస్యమైనా నగదు ఇచ్చారని ఏడాది నుంచి రాళ్లను కొనుగోలు చేయడం లేదు. దీంతో గ్రానైట్ ఫ్యాక్టరీలలో సుమారు పది లక్షల పైచిలుకు హద్దు రాళ్ల నిల్వలు పేరుకుపోయి ఉన్నాయి. భూసర్వే కమిషనర్, ఏపీఎండీసీ కార్యాలయాల్ని పలుమార్లు సంప్రదించిన వారు ఒకరిపై ఒకరు చెప్పు కుంటున్నారు తప్ప రాళ్ల విషయం తేల్చడంలేదని యజమానులు తెలిపారు. తమ చేత బలవంతంగా తయారు చేయించిన హద్దు రాళ్లు నిరుపయోగమని వాటని ఏమి చేసుకోవాలో అర్థం కావడం లేదని, ఫ్యాక్టరీల ప్రాంగణాల్లో తమ పనులకు కూడా అడ్డంకిగా ఉన్నాయని వారంటున్నారు. హద్దు రాళ్ల విషయంలో ఒత్తిడి తెచ్చిన వారు ఏడాది నుంచి పట్టించు కోలేదన్నారు. టీడీపీ ప్రభుత్వం చొరవ తీసుకుని హద్దు రాళ్లను తయారుచేయించిన అధికార్లపై చర్యలు తీసుకుని తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

మూత పడిన ఏపీఎండీసీ ఫ్యాక్టరీ

భూరక్ష పథకం హద్దు రాళ్లను తయారు చేసి అన్ని జిల్లాలకు పంపేందుకు ప్రభుత్వం బల్లికురవలో రెండేళ్ల క్రితం కటింగ్ మిషన్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసింది. ఆరు నెలల నుంచి ఈ ఫ్యాక్టరీలో పనులు నిలిచి పోయాయి. కోట్ల పెట్టుబడులు పెట్టిన ఏపీఎండీసీ ఫ్యాక్టరీ మూత పడినా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

గుదిబండలా హద్దు రాళ్లు



గత వైసీపీ ప్రభుత్వం మైనింగ్ అధికార్లతో బెదిరించి జగనన్న భూరక్షణ పథకానికి అవసరమని తయారు చేయించిన హద్దు రాళ్లు గుదిబండలా మారాయి. ఒక్కో ఫ్యాక్టరీలో వేలల్లో రాళ్లు నిల్వలు ఉన్నాయి. వీటిని కొనుగోలు చేయా లని ఎన్ని మార్లు కోరినా పట్టించు కోలేదు. ఈ రాళ్లతో తమకు తీవ్ర నష్టాల తప్పవు. భూసర్వే సక్రమంగా జరగ లేదు. రాళ్లను తయారు చేయించిన అధికార్లపై ప్రభుత్వం చర్యలు తీసుకుని గ్రానైట్ యజమానుల ను ఆదుకోవాలి.

- చిట్టిపోతు మస్తానయ్య, గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానుల సంఘం అధ్యక్షుడు, బల్లికురవ

జేఎన్‌టీయూపై.. నీలినీడలు



జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల

- నరసరావుపేటలో కళాశాలపై వర్సిటి పెద్దల కుట్ర
- అధ్యాపకుల నియామకంలో అంతులేని నిర్లక్ష్యం
- అతిథి అధ్యాపకులే దిక్కు
- నాలుగేళ్లుగా ఇదే తంతు
- ప్రిన్సిపాల్‌నూ బదిలీ చేశారు
- విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న వర్సిటీ అధికారులు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

నరసరావుపేటలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్వహణపై కాకినాడ జేఎన్‌టీ యూనివర్సిటీ కుట్రపూరితంగా వ్యవహరిస్తోంది. కళాశాలను నిర్వీర్యం చేసేలా వర్శిటీ పెద్దలు పనిచేస్తున్నారు. ఉద్దేశపూర్వకంగా అధ్యాపకులను నియమించడం లేదు. కళాశాలలో ఏ ఒక్క సమస్యా పరిష్కారానికి నోచుకోవడం లేదు. నూతన భవనాల నిర్మాణంలోనూ అలసత్వాన్ని ప్రదర్శి స్తోంది. చివరకు విద్యార్థులకు బోధనా సమస్యల పరిష్కారాన్ని గాలికొదిలేసింది. అధ్యాపకులను నియమించడంలో అంతులేని నిర్లక్ష్యం నెలకొంది. అతిథి అధ్యాపకులతో కాలం గడుపుతుండటంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఉత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో వర్సిటీ ఘోరంగా విఫలమైంది.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఇంజనీరింగ్ విద్యాభివృద్ధి లక్ష్యంతో నాడు సీఎం చంద్రబాబు నాయుడు జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలను నెలకొల్పారు. ఈ కళాశాలను 2016లో తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించింది. సివిల్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్, ఈఈఈ, ఈసీఈ బ్యాంచ్‌లు నిర్వహిస్తున్నారు. ఒక్కో బ్రాంచ్‌కి 60 సీట్లు ఉన్నాయి. కళాశాలలో దాదాపు వెయ్యి మం దికి పైగా విద్యార్థులు సాంకేతిక విద్యను అభ్యసిస్తు న్నారు. 2018 డిసెంబరులో టీడీపీ ప్రభుత్వం కళాశాలకు 80 అధ్యాపక పోస్టులను మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి రూ.7.11 కోట్ల వార్షిక బడ్జెట్ ను నాడు కేటాయించింది. తొమ్మిది మంది ప్రొఫెసర్‌లు, 53 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు, 18 అసోసియేట్ ప్రొఫెసర్‌లను కళాశాలకు మంజూరు చేస్తూ జీవోను విడుదల చేసింది. ఈ మేరకు అధ్యా పకులను యూని వర్సిటీ నేటికీ నియమించలేదు.

అతిథి అధ్యాపకులతో కాలక్షేపం

పర్మినెంట్ అధ్యాపకులను నియమించాల్సిన యూనివర్సిటీ అతిథి అధ్యాపకులతో కాలం వెళ్ళబుచ్చుతోంది. 73 మంది అధ్యాపకుల కొరత నెలకొంది. నామమాత్రంగా కాంట్రాక్ట్ అధ్యాపకులను నియమించి చేతులు దులుపుకుంది. కనీసం అధ్యాపకులను కాంట్రాక్టు పద్ధతిలో నియమించే విషయంలోనూ వర్శిటీ అధికారులు అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. గెస్ట్ లెక్చరర్ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చింది. ఆ అధ్యాపకులు అప్పుడప్పుడు వచ్చి తరగతులు నిర్వహిస్తుంటారు.

గత ఏడాది మిగిలిన 80 సీట్లు

అధ్యాపకుల కొరత వెంటాడుతుండటంతో ప్రతిభ కలిగిన విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతోంది. అధ్యాపకులు లేకపోడంతో ఇక్కడ విద్యార్థులు చేరేందుకు ఇష్టపడటంలేదు. దీంతో గత ఏడాది సీట్లు మిగిలిపోయాయి. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఎంతగానే ఉపయోగపడాల్సిన కళాశాలను నిరుపయోగంగా వర్శిటీ మార్చేస్తోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కోట్లు వెచ్చించి భవనాలను నిర్మిం చారు. అధ్యాపకులను భర్తీ చేయడాన్ని విస్మరించడం గమనార్హం. కళాశాలలో ఐదు బ్రాంచ్‌లలో 300 సీట్లు ఉన్నాయి. గత విద్యా సంవత్సరంలో 220 సీట్లు భర్తీ అయ్యాయి. 80 సీట్లు మిగిలిపోయాయి.

ఎమ్మెల్యేలు.. ఎంపీలు చొరవ తీసుకోవాలి

కాకినాడ జేఎన్‌టీయూ నిర్లక్ష్యానికి బలైపోతున్న నరసరావుపేట జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలను కాపాడటంతో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు.. ఎంపీలు చొరవ తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరు తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో స్థాపించి, అధ్యాపకుల నియమకాలకు ఉత్తర్వులు విడుదల చేయడంతో పాటు ఇందుకు బడ్జెట్‌కు కేటాయింపులు జరి గాయి. నాడు సీఎంగా చంద్రబాబు నాయుడు కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మళ్లీ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కళాశాల అభివృద్ధి చెందుతుందని తల్లిదండ్రులు ఆశ పడు తున్నారు. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను నియమించే విధంగా ఎమ్మెల్యేలు.. ఎంపీలు కృషి చేయాల్సి ఉంది.

కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలి

కళాశాల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. పనులు సాగుతున్నాయి. వసతి గృహాలు అందుబాటులోకి రాలేదు. మౌలిక వసతులు కల్పించాల్సి ఉంది. తరగతి గదులు, ల్యాబ్‌లను విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలి. నరసరావుపేట పట్టణానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉండటం వసతి గృహాలు క్యాంపస్‌లో లేకపోవడంతో విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారు. యుద్ధప్రాతిపదికన వసతి గృహాల నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలి.

ఏడుగురే అధ్యాపకులు.. వీరిలో ప్రిన్సిపల్ బదిలీ

పర్మినెంట్ అధ్యాపకులు ఏడుగురు మాత్రమే కళాశాలలో విధులు నిర్వహిస్తున్నారు. ఉన్నది ఒకే ఒక ప్రొఫెసర్ అది కూడా ప్రిన్సిపల్. ప్రిన్సిపల్ సీహెచ్ శ్రీనివాసరావును కూడా రెండు రోజుల క్రితం బదిలీ చేశారు. ప్రొఫెసర్ పోస్టులు మొత్తం ఖాళీగానే ఉన్నాయి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు 53 మందికి గాను నలుగురు మాత్రమే ఉన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్‌లు 18 మందికి గాను కేవలం ఇద్దరే ఉన్నారు. ఇద్దరిలో క్రీడలకు సంబంధించి ఒక అసోసియేటెడ్ ప్రొఫెసర్ ఉన్నాడు. కొత్త ప్రిన్సిపల్‌ను నియమించారని చెబుతున్నారు. 73 మంది అధ్యాపకుల నియమాకాల విషయంలో వర్సిటీ పెద్దలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు.

అమర్నాథ్‌కు.. న్యాయం జరిగేనా?

గతేడాది జూన్ 16న..

తన అక్కను ఎందుకు వేధిస్తున్నారని అడిగిన పాపానికి బాలుడు అమర్నాథ్ గౌడ్‌ను అతి కిరాతకంగా పెట్రోలు పోసి తగులబెట్టిన ఉదంతం గతేడాది జూన్ 16న రేపల్లె నియోజకవర్గ పరిధిలోని చెరుకుపల్లి మండల పరిధిలో జరిగింది. ఈ దారుణ ఘటనలో ఏ1 నిందితుడిగా ఉన్న పాము వెంకటేశ్వరరెడ్డి(20) వైసీపీ సానుభూతిపరుడు కావడం గమనార్హం. ఇతనితో పాటు మరో ముగ్గురిని నిందితులుగా పోలీసులు చూపెట్టారు. ఆ ఉన్మాద చర్యలకు పాల్పడిన నిందితులలో ఏ1గా ఉన్నది వైసీపీ సానుభూతిపరుడు కావడం వల్లే అప్పటి సీఎం జగన్ ఆ బాధిత కుటుంబాన్ని పరామ ర్శించడానికి రాలేదనే చర్చ ఆ సమయంలో నడిచింది.

రోడ్డెక్కిన ప్రజా సంఘాలు

బాలుడి దారుణ హత్యను ఖండిస్తూ పార్టీలకతీతకంగా పెదఎత్తున ప్రజా సంఘాలతో పాటు బలహీనవర్గాల ఐక్య వేదికలు కూడా రోడ్డెక్కి బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని నినదించాయి. రేపల్లె టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ బాలుడి మృతదేహంతో రోడ్డుపైనే మూడు గంటలు బైఠాయించి బాధిత కటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. హత్య జరిగిన తర్వాత బాధిత కుటుంబం విషయంలో స్థానిక నేత, ఎంపీ మోపిదేవి వ్యవహరించిన తీరు కూడా విమర్శలను మూటగట్టుకుంది.



అమర్నాథ్ మృతదేహంతో రోడ్డు ధర్నా చేస్తున్న ఎమ్మెల్యే అనగాని (పాత చిత్రం)





అమర్నాథ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న చంద్రబాబునాయుడు, అనగాని సత్యప్రసాద్ (పాత చిత్రం)

- బాలుడి హత్య జరిగి నేటికి ఏడాది
- నత్తనడకన సాగుతున్న విచారణ..
- ఇప్పటికీ బెయిల్‌పైనే నిందితులు

బాపట్ల, జూన్15(ఆంధ్రజ్యోతి): పదో తరగతి చదువుతున్న బాలుడు అమర్నాథ్‌గౌడ్‌ను నడిరోడ్డుపై పెట్రోలు పోసి తగలబెట్టిన అమానవీయ ఘటన జరిగి నేటికి ఏడాది. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బాలుడి మృతదేహంతో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ చెరుకుపల్లి సెంటర్‌లో మూడు గంటల పాటు నడిరోడ్డుపై ధర్నాకు దిగారు. అయినప్పటికీ ప్రభు త్వం వైపు నుంచి స్పష్టమైన హామీ రాకపోవడంతో బాలుడి కుటుంబానికి ఆర్థిక పరమైన అండను టీడీపీ అందించింది. అప్పటి ప్రతిపక్ష నేత, నేడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు సైతం బాలుడి కుటుం బాన్ని పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అమ ర్నాథ్‌గౌడ్ హత్య, తదనంతర పరిణామా లలో కూడా గత ప్రభు త్వం నిర్లక్ష్యంగానే వ్యవహరించింది. ము ఖ్యంగా నిందితులకు త్వరితగతిన శిక్ష పడే విషయంలో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచా రణను వేగవంతం చేస్తామని చెప్పిన వైసీపీ ప్రభుత్వ మాటలు నీటిమూటలుగానే మిగిలిపోయాయి. హత్య జరిగి ఏడాది కావొ స్తున్నా నిందితులు నలుగురూ బెయిల్ పై బయటే ఉన్నారు. వారంతా అరెస్ట్ జరి గిన రెండు నెలల్లోనే బయటకు వచ్చి ఏకంగా బాధిత కుటుం బాన్నే మరో మారు భయభ్రాంతులకు గురిచేసే సాహసానికి ఒడిగట్టారు. బాలుడి కుటుంబానికి న్యాయం జరగడంతో పాటు నిందితులకు శిక్ష పడాలని నినదించిన నాటి పతిపక్ష నేత చంద్రబాబు నేడు ముఖ్యమంత్రిగా ఉన్నారు. మృతదేహంతో నడి రోడ్డుపై మూడు గంటల పాటు ధర్నా చేసిన ఎమ్మెల్యే అనగాని ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రిగా కొలువుదీరారు. ఆ కుటుంబాన్ని మరింతగా ఆదుకోవడంతోపాటు నిందితులకు శిక్షపడే విషయంలో ప్రభుత్వం వైపు నుంచి ఇవ్వాల్సిన న్యాయ సహాయాన్ని త్వరితగతిన ఇస్తూ వారికి శిక్షపడేటట్లు చేస్తేనే బాలుడి అమర్నాథ్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరడంతో పాటు నాడు టీడీపీ చేసిన పోరాటానికి సార్థకత లభిస్తుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

సత్వర విచారణ అపహాస్యం

ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా సత్వర విచారణ చేపట్టి నిందితులకు శిక్ష పడేటట్లు చూస్తామని అప్పటి వైసీపీ ప్రభుత్వం చెప్పిన మాటలు అమలుకు నోచుకోలేదు. అలాంటిదేమీ లేకపోగా నిందితులు దర్జాగా బెయిల్‌పై బయటకు వచ్చి బాధిత కుటుంబాన్నే తిరిగి బెదిరించడం పోలీసు వైఫల్యానికి నిదర్శనంగా నిలిచింది. నెలల వ్యవధిలోనే నిందితులందరూ బెయిల్‌పై బయటకు వచ్చి వారి కళ్లముందే తిరుగుతుండడం ఆ బాలుడి కుటుంబానికి మరింత వేదన మిగిల్చింది. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణను వేగవంతం చేయడంతో పాటు నిందితులకు కఠిన శిక్ష పడేలా చేసి ఉన్మాద మూకలకు గట్టి హెచ్చరికలను కొత్త ప్రభుత్వం పంపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

విలక్షణ కెరీర్‌కు వీలుకల్పించే
లెదర్ టెక్నాలజీ

మనం పెట్టుకునే బెల్ట్, ఉపయోగించే బ్యాగ్, వేసుకునే చెప్పులు చాలావరకు తోలు ఉత్పత్తులు. జాగ్రత్తగా వినియోగించుకుంటే చాలా కాలం మన్నిక కలిగి ఉంటాయి. నిజానికి ఒక జంతువుకు సంబంధించిన తోలు లేదంటే చర్మం మూడు రోజులకే కుళ్ళిపోయి నాశనమవుతుంది, వాసన వస్తుంది. దాన్ని అలా కానివ్వకుండా రసాయనాలు/ వెజిటబుల్ మెటీరియల్‌తో సంరక్షించి, ఉత్పత్తికి అనువైనదిగా మార్చడం మొదలుకుని తుది ఉత్పత్తి వరకు యావత్తు వ్యవహారాలపై అవగాహన కలిగించేదే లెదర్ టెక్నాలజీ. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి హైదరాబాద్‌లోని 'గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లెదర్ టెక్నాలజీ'లో మాత్రమే సంబంధిత కోర్సులు ఉన్నాయి.



పాలిటెక్నిక్ డిప్లొమాలు

తెలంగాణ - హైదరాబాద్‌లో మాత్రమే గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లెదర్ టెక్నాలజీ ఉంది. మెహదీపట్నం నుంచి గచ్చిబౌలి వెళ్లే దారిలోని రాయదర్గ వద్ద దీన్ని 1980లో ఏర్పాటు చేశారు. ఏఐసీటీఈ ఆమోదంతో స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్‌కు అనుబంధంగా ఆరంభమైంది. ప్రస్తుతం ఈ కాలేజీ రెండు డిప్లొమా కోర్సులను ఆఫర్ చేస్తోంది.

- లెదర్ గూడ్స్ అండ్ ఫ్యాషన్ టెక్నాలజీ
- లెదర్ గూడ్స్ అండ్ ఫుట్‌వేర్ టెక్నాలజీ

ఒక్కో కోర్సులో 60 సీట్లు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో మాదిరిగా మూడు యూనివర్సిటీల కోటా అమలవుతుంది. ఎస్ఎస్‌సీ(టెన్త్) ఉత్తీర్ణులు ఇందులో చేసేందుకు అర్హులు. ఈ కోర్సులో చేరేందుకు గరిష్ఠ వయోపరిమితి అంటూ ఏమీ లేదు. 'టీఎస్ పాలిసెట్'లో సాధించిన ర్యాంక్ ఆధారంగా సీటు లభిస్తుంది. ఈ రెండు కోర్సుల బోధనకు అవసరమైన సదుపాయాలన్నీ ఉన్నాయి. ఫుట్‌వేర్ ఫ్యాషన్ స్టూడియో, స్మార్ట్ తరగతి గదులు, అర్హతలకు తోడు అనుభవం ఉన్న ఫ్యాకల్టీ, డిజిటల్ లైబ్రరీ, ఈ బుక్స్, ఈ క్లాస్ రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్స్ ఆధునిక ల్యాబ్స్ - మెషినరీ, బాలురకు హాస్టల్ సదుపాయం కూడా ఉంది.

- కోర్సు కాలవ్యవధి ఆరు సెమిస్టర్లు/మూడేళ్ళు. మొదటి అయిదు సెమిస్టర్లూ కాలేజీలోనే థియరీ, ప్రాక్టికల్స్ ఉంటాయి. ఈ కోర్సులో లెదర్‌కు సంబంధించి డిజైన్, ప్రొడక్షన్, క్వాలిటీ కంట్రోల్ కొత్తగా మెటీరియల్ టెక్నిక్‌ను బోధిస్తారు. ముడిపదార్థంగా తోలుతో మొదలు పెట్టి ఫినిషింగ్ ప్రొడక్ట్ వరకు ప్రతి అంశాన్నీ థియరీలో భాగంగా చెబుతారు. చర్మం లేదా తోలుకు రంగు, మందం అలాగే విలువ పెంచడానికి అవసరమైన అన్ని వ్యవహారాలను ఈ కోర్సులో చేరిన విద్యార్థులు చదువుకోవాలి. ఆరో సెమిస్టర్ అంటే చివరి ఆరునెలలూ ఇంటర్న్‌షిప్ ఉంటుంది. పూర్తిగా ఇండస్ట్రియల్ ట్రైనింగ్ కోసం ఈ ఆరు నెలలు కేటాయించారు. ఈ సమయంలోనే ప్రాక్టికల్, కమ్యూనికేషన్ నైపుణ్యాలు అలవడతాయి. ఇండస్ట్రీ రెడీగా విద్యార్థులు తయారవుతారు. ఇంటర్న్‌షిప్ సమయంలో ఉచిత వసతికి తోడు విద్యార్థులకు ఉన్న నైపుణ్యాలనుబట్టి నెలకు స్టయిపెండ్‌గా లభిస్తుంది.
- దేశీయంగా బాటా వంటి కంపెనీలకు తోడు టాటా ఇంటర్నేషనల్ ఎక్స్‌పోర్ట్ డివిజన్, ఆడిదాస్, రీబాక్, నైక్, హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్(ఎక్స్‌పోర్ట్ డివిజన్), ఫరీదా ఎక్స్‌పోర్ట్స్, ఫ్లోరెన్స్ ఎక్స్‌పోర్ట్స్‌లో ఈ డిప్లొమా హోల్డర్లకు జాబ్స్ లభిస్తున్నాయి. ఫుట్‌వేర్ డిజైనింగ్, లెదర్ గూడ్స్ డిజైనింగ్, ప్రొడక్షన్ ఆఫ్ ఫుట్‌వేర్, ప్రొడక్షన్ ఆఫ్ లెదర్ గూడ్స్, ప్రొడక్షన్/టానింగ్ ఆఫ్ లెదర్, టెస్టింగ్ అండ్ క్వాలిటీ కంట్రోల్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగాల్లో ఉపాధి లభిస్తుంది. మూడు నుంచి అయిదేళ్ళ అనుభవంతో ఆంత్రప్రెన్యూర్లుగానూ మారవచ్చు. సొంతంగా యూనిట్ పెట్టుకోవచ్చు. డిప్లొమాతోనే కొందరు విద్యార్థులు విదేశాల్లోని బహుళ జాతి సంస్థల్లో చేరుతున్నారు. ముఖ్యంగా చైనా, దక్షిణాఫ్రికా, బ్రెజిల్ వంటి దేశాల్లో ఉపాధి పొందుతున్నారు.
- డిమాండ్ అధికంగా ఉండటంతో కొం దరు డిప్లొమా పూర్తి చేయకున్నప్పటికీ, కేవలం వ్యక్తిగత సంబంధాలతో కొద్దిపాటి జ్ఞానంతోనే జాబ్స్ పొందుతుండటం విశేషం.

ఉన్నత చదువులు: లెదర్ టెక్నాలజీలో డిప్లొమాతోనే చదువు ఆపేయనవసరం లేదు. ఈసెట్ రాసి లేటరల్ ఎంట్రీ కింద బీఈ/బీటెక్ రెండో ఏడాది కోర్సులో చేరవచ్చు. లెదర్ టెక్నాలజీ, మెకానికల్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, ఐటీ, సీఎస్ఈ చేయవచ్చు.

దిక్సూచి DIKSUCHI

సింగరేణిలో
మేనేజ్‌మెంట్ ట్రెయినీలు

ఖాళీలు 272

జాబ్ కార్నర్

కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్... వివిధ విభాగాల్లో కింద పేర్కొన్న ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

- ఎగ్జిక్యూటివ్ క్యాడర్ పోస్టులు

1. మేనేజ్‌మెంట్ ట్రెయినీ(మైనింగ్), ఈ2 గ్రేడ్: **139**
2. మేనేజ్‌మెంట్ ట్రెయినీ(ఎఫ్ అండ్ ఎ), ఈ2 గ్రేడ్: **22**
3. మేనేజ్‌మెంట్ ట్రెయినీ(పర్సనల్), ఈ2 గ్రేడ్: **22**
4. మేనేజ్‌మెంట్ ట్రెయినీ(ఐఈ), ఈ2 గ్రేడ్: 10
5. జూనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్, ఈ1 గ్రేడ్: **10**
6. మేనేజ్‌మెంట్ ట్రెయినీ(హైడ్రో- జియాలజిస్ట్), ఈ2 గ్రేడ్: **2**
7. మేనేజ్‌మెంట్ ట్రెయినీ(సివిల్), ఈ2 గ్రేడ్: 18
8. జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్, ఈ1 గ్రేడ్: **3**
9. జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్, ఈ3 గ్రేడ్: **30**

- నాన్ ఎగ్జిక్యూటివ్ కేడర్ పోస్టులు

10. సబ్-ఓవర్సీస్ ట్రెయినీ(సివిల్), టిఅండ్ ఎస్ గ్రేడ్-సి: 16

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్/బీఎస్సీ(ఇంజనీరింగ్), సీఏ/ఐసీడబ్ల్యూఏఐ/సీఎంఏ, డిగ్రీ, పీజీ డిప్లొమా, ఎంబీఏ, ఎమ్మెస్సీ, ఎంబీబీఎస్, డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: గరిష్ఠంగా 30 ఏళ్ల మించకూడదు. జీడీఎంఓ పోస్టులకు 45 ఏళ్ల మించకూడదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు ఐదేళ్ల వయో సడలింపు ఉంటుంది.

ఎంపిక ప్రక్రియ: రిక్రూట్‌మెంట్ టెస్ట్(ఆబ్జెక్టివ్ టైప్), సర్టిఫికెట్ వెరిఫికేషన్, మెడికల్ టెస్ట్ ఆధారంగా

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: జూన్ 19

వెబ్‌సైట్: scclmines.com

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్
https://ejyothy.com/Ul6jhodలో చదవండి.

వర్కింగ్ స్టిల్‌తో ఉస్తాద్



పవన్‌కల్యాణ్; డైరెక్టర్ హరీశ్ శంకర్ కలయికలో తెరకెక్కుతున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. శ్రీలీల ఇందులో కథానాయికగా నటిస్తున్నారు. శనివారం డైరెక్టర్ హరీశ్ శంకర్ ఈ సినిమా వర్కింగ్ స్టిల్‌ను విడుదల చేశారు.

మొక్కు తీర్చుకున్న సాయితేజ్

తన మేనమామ పవన్‌కల్యాణ్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన సందర్భంగా హీరో సాయిదుర్గాతేజ్ తిరుమల వెళ్లి శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు. సాయిదుర్గాతేజ్, అల్లు అర్జున్‌ను అన్‌ఫాలో చేసిన విషయం తనకు తెలియదని ఇటీవల జరిగిన ఓ మీడియా సమావేశంలో నిహారిక కొణిదెల అన్నారు



పవన్‌కు బహుమతి

పిఠాపురం ఎమ్మెల్యేగా గెలిచి.. ఇటీవలే ఉప ముఖ్యమంత్రి హోదానూ దక్కించుకున్నారు పవన్‌కల్యాణ్. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాక ఆయన తన అన్నయ్య చిరంజీవి ఇంటికి వెళ్లారు. అక్కడ చిరంజీవి సతీమణి సురేఖ పవన్‌కు విలువైన మాంట్‌బ్లాంక్ పెన్నును బహుమతిగా ఇచ్చారు. "తెలుగు ప్రజల ఆకాంక్షల్ని నెరవేరుస్తావని ఆశిస్తూ.. ఆశీర్వదిస్తున్నాం" అని చిరంజీవి, సురేఖ అన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి, సురేఖ, అన్నా లెజినోవా, పవన్ కలసి ఫొటో దిగారు.

'గరం గరం'



నాని సరికొత్త పాత్రలో నటిస్తున్న చిత్రం 'సరిపోదా శనివారం'. ప్రియాంక మోహన్ హీరోయిన్. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డీవీవీ దానయ్య కల్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ఆగస్టు 29న సినిమా విడుదలవుతోంది. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. 'గరం గరం' అంటూ సాగే ఈ పాటను విశాల్ దద్లానీ ఆలపించారు. సహపతి భరద్వాజ్ లిరిక్స్ అందించగా, జేక్స్ బిజోయ్ సంగీతం అందించారు.

'భైరవ యాంథమ్'



ప్రభాస్ నటిస్తున్న 'కల్కి 2898 ఏ.డీ' నుంచి ఓ ప్రోమో సాంగ్ విడుదలైంది. 'భైరవ యాంథమ్' అని సాగే ఈ పాటను భారతదేశపు అతిపెద్ద పాటగా మేకర్స్ తెలిపారు. 21 సెకండ్స్ పాటూ సాగిన ఈ ప్రోమో సాంగ్‌ను పంజాబీ సింగర్ దిల్జీత్ దోసాంజే ఆలపించారు. పూర్తి పాటను నేడు విడుదల చేయనున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో సి.అశ్వనీదత్ నిర్మిస్తున్నారు. ఈనెల 27న విడుదలవుతోంది. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. దీపికా పదుకొనే, దిశాపటాని కథానాయికలు.

ఆగస్టులో ఇస్మార్ట్



రామ్ పోతినేని హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'డబుల్ ఇస్మార్ట్'. ఇది 'ఇస్మార్ట్ శంకర్'కు సీక్వెల్‌గా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. హీరోయిన్‌గా కావ్య థాపర్ నటిస్తున్నారు. సంజయ్‌దత్ కీలక పాత్ర పోషిస్తున్నారు. పూరి కనెక్ట్ బ్యానర్‌పై పూరి జగన్నాధ్, చార్మి కౌర్ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్: సామ్ కె నాయుడు, జియాని జియాన్నెలి, సంగీతం: మణిశర్మ.

మంత్రి కోమటిరెడ్డి చేతుల మీదుగా...



సదన్ హీరోగా పరిచయమౌతున్న చిత్రం 'ప్రణయ గోదారి'. ప్రియాంక ప్రసాద్ హీరోయిన్. పి.ఎల్.విఘ్నేశ్ దర్శకత్వం వహిస్తున్నారు, పారమళ్ళ లింగయ్య నిర్మిస్తున్నారు. శనివారం ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ "ఇటువంటి ఫీల్ గుడ్ చిత్రాలు తీస్తున్నందుకు చిత్రబృందాన్ని అభినందిస్తున్నాను. ఈ మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్" అని చెప్పారు. ఈ చిత్రానికి డీఓపీ: ఈదర ప్రసాద్, సంగీతం: మార్కండేయ.

ఈ విజయం ఎంతో ఆనందాన్నిస్తోంది



సుధీర్‌బాబు నటించిన లేటెస్ట్ చిత్రం 'హరోంహర'. మాళవిక శర్మ ఇందులో హీరోయిన్‌గా నటించారు. జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహించిన ఈ చిత్రం శుక్రవారం విడుదలై హిట్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాతలు సుబ్రమణ్యం.జి, సుమంత్ నాయుడు.జి మీడియాతో ముచ్చటించారు. "ఈ సినిమా కథ వినగానే తండ్రీ కొడుకుల సెంటిమెంట్, కథానాయకుడి పాత్ర నన్ను బాగా ఆకర్షించాయి. వెంటనే సినిమాను నిర్మించడానికి ఒప్పుకున్నా. ఈ సినిమా విజయం ఎంతో ఆనందాన్నిస్తోంది. విడుదలైన అన్ని చోట్లా థియేటర్లు నిండిపోవడం చూసి ఎంతో ఆనందంగా ఉంది. మంచి సినిమా తీశామని ప్రేక్షకులు, మిత్రులు, ఇండస్ట్రీ పెద్దలు ఫోన్లు చేసి అభినందిస్తున్నారు. ప్రస్తుతం మూడు నాలుగు చిత్రాలు నిర్మిస్తున్నాం. వాటి గురించి త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తాము" అని చెప్పారు.

నవ్య 'దృశ్యం' పేజీలో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్
https://ejyothy.com/PySH7NE
లో చదవండి.

ప్రేక్షకులు షాక్ అవుతారు



'నా జీవితంలో మరిచిపోలేని సినిమా 'ఏ'. 26 ఏళ్ల క్రితం ఈ సినిమా విడుదలవుతున్నప్పుడు ఎంత ఉత్సాహంగా ఉన్నానో, ఇప్పుడూ అదే ఉత్సాహంతో ఉన్నాను. ఈ నెల 21న ఈ చిత్రాన్ని తెలుగులో రీ రిలీజ్ చేస్తున్నాం. థియేటర్లలో 'ఏ' సినిమాను చూసి ఇప్పటి ప్రేక్షకులు షాక్ అవుతారు' అని కన్నడ హీరో ఉపేంద్ర అన్నారు. ఆయన కథానాయకుడిగా నటించిన 'ఏ' చిత్రాన్ని నిర్మాత లింగం యాదవ్ రెండు తెలుగు రాష్ట్రాల్లో రీ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా మేకర్స్ శనివారం ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో ఉపేంద్ర పాల్గొన్నారు.

ఇక రాజకీయాల జోలికి వెళ్లను



ఇక నుంచి తాను రాజకీయ ప్రేరేపిత కథాంశాలతో సినిమాలు చేయనని దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ చెప్పారు. గతంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల చుట్టూ అల్లుకున్న వివాదాస్పద అంశాలతో పలు సినిమాలు చేస్తూ వార్తల్లో నిలిచారు వర్మ. ఇప్పుడు ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో ఆయన తోక ముడిచినట్లు కనిపిస్తోంది. తన సినిమా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. రాజకీయాలపై సినిమాలు చేయడం మానుకుంటున్నాను. ఇక నుంచి దేవుళ్లపై సినిమాలు చేస్తాను అని చెప్పారు.

అన్ని చోట్లా ఆదరిస్తున్నారు



కన్నడ హీరో యశ్ నటించిన ఓ చిత్రం తెలుగులో 'రాజధాని రౌడీ' పేరుతో విడుదలై చక్కటి ప్రేక్షకాదరణతో కొనసాగుతోంది. ఈ సందర్భంగా చిత్రబృందం ఆదివారం సక్సెస్‌మీట్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా నిర్మాత సంతోష్ కుమార్ మాట్లాడుతూ 'మా 'రాజధాని రౌడీ' చిత్రాన్ని 94 కేంద్రాల్లో విడుదల చేశాం. అన్ని చోట్లా మంచి వసూళ్ల వస్తున్నాయి. ప్రేక్షకులకు ధన్యవాదాలు' అన్నారు.

మంత్రి అనగానిని కలిసిన ఏపీ జేఏసీ నాయకులు

● రెవెన్యూ శాఖ ఔన్నత్యాన్ని పెంచేందుకు కృషి ● రాష్ట్రాభివృద్ధిలో జేఏసీ ఉద్యోగులు అండగా నిలవాలి ● మంత్రి అనగాని



రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఏపీ జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రమేష్‌కుమార్

రేపల్లె, జూన్ 15: రాష్ట్రంలో రెవెన్యూ ఉద్యోగులు అందరూ కష్టపడి పనిచేసి రెవెన్యూ శాఖ ఔన్నత్యాన్ని పెంచేందుకు నిరంతరం కృషి చేస్తామని ఏపీ జేఏసీ అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కె.రమేష్‌కుమార్ తెలిపారు. శనివారం రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్‌ను ఏపీజేఏసీ సంఘ నాయకులు మంగళగిరిలో కలసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా ఉద్యోగస్తులు కృషి చెయ్యాలని ఆకాంక్షించారు. నూతన ప్రభుత్వానికి జేఏసీ నాయకులు అండగా నిలిచి రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని జేఏసీ రేపల్లెను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ సెక్రటరీ పలిశెట్టి దామోదర్, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర వైస్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్, పుట్టా జాహ్నవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ.అనుపమ, గరికపాటి బ్రహ్మయ్య, సత్యన్నారాయణ, ఏపీ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు జనకుల శ్రీనివాసరావు, ఏపీ జేఏసీ మహిళా విభాగం చైర్‌పర్సన్ పారే లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అనగానిని కలిసిన సర్వే ఉద్యోగుల సంఘం నాయకులు

రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్‌ను ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్.చిరంజీవరావు, ప్రధాన కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు, సలహాదారులు రౌతు రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.సాయిబాబు, ఉపాధ్యక్షులు పి.గోపాల్, రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి ప్రజల కోసం లోకేశ్ ప్రజాదర్బార్

● తొలి అడుగుతోనే యువనేత సంచలన నిర్ణయం ● ఉండవల్లి నివాసంలో ప్రజలను కలుసుకున్న లోకేశ్



యువతి సమస్య తెలుసుకుంటున్న లోకేశ్

తాడేపల్లి, జూన్ 15: గత ఐదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ సేవా కార్యక్రమాల్లో మంగళగిరి నియోజకవర్గ ప్రజల మనసులు గెలిచిన యువనేత, మంత్రి నారా లోకేశ్ సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఇటీవల ఎన్నికల్లో రికార్డు స్థాయి మెజారిటీతో ఘన విజయం సాధించిన నారా లోకేశ్ ఎన్నికల ప్రచారంలో మంగళగిరి ప్రజల కోసం తమ ఇంటి ద్వారాలు తెరిచే ఉంటాయని చెప్పారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకు నారా లోకేశ్ శనివారం ఉదయం 8 గంటల నుంచి ఉండవల్లిలోని తన నివాసంలో స్థానిక ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. నియోజకవర్గ ప్రజలు తన దృష్టికి తెచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలుగా ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారు. 2019 ఎన్నికల సమయంలో లోకేశ్ ప్రజలకు అందుబాటులో ఉండరని వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేశారు. వాస్తవానికి గత ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి పత్తా లేకుండా పోగా ఓడిపోయిన లోకేశ్ నిత్యం ప్రజల్లో ఉంటూ 29 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజలకు చేదోడు వాదోడుగా నిలిచారు. ప్రజల ఆశీస్సులతో భారీ మెజారిటీతో గెలిచిన లోకేశ్ నియోజకవర్గ ప్రజలకు మరింత చేరువగా ఉండాలని ప్రజాదర్బార్ నిర్వహించాలని నిర్ణయించారు. ఉండవల్లిలో ఉన్నప్పుడు రోజూ లోకేశ్ స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండాలని నిర్ణయించారు. లోకేశ్ వేసిన ఈ తొలి అడుగు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాప్రతినిధులకు మార్గదర్శకం కానుంది. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో స్థానికులు తమ సమస్యలను లోకేశ్ దృష్టికి తీసుకురాగా సాధ్యమైనంతవరకు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తక్షణమే సమస్యల పరిష్కా రానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని లోకేశ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ మంగళగిరి ప్రజల కోసం ప్రజాదర్బార్ నిర్వహించానని, నియోజకవర్గంలో అందుబాటులో ఉన్న రోజుల్లో ప్రజలను కలుస్తానని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా చాలా సేవాకార్యక్రమాలు చేశానని భారీ మెజార్టితో గెలిచిన నాపై మరింత బాధ్యత ఉందని చెప్పారు. వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.



ఉద్యోగావకాశాలు

→ దయానంద వేద గురుకులం, రాయపూడి గ్రామం, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లాలో 6 నుండి 10వ తరగతి వరకు విద్యా బోధనకు B.Sc చదివిన ఉపాధ్యాయుడు కావలెను. సంప్ర॥ 9985978380, 9440632175.
AJG-191360

→ గుంటూరులోని ప్రముఖ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు B.Tech చదివిన లేడీ టెలీకాలర్స్ కావలెను. Salary 10k + Incentives. Ph : 97038 83646.
AJG-184774

→ కనుమూరి హాస్పిటల్స్, గుంటూరు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సీనియర్ అకౌంటెంట్ (IP & ఇన్సూరెన్స్ బిల్లింగ్ కొరకు), నర్సింగ్ స్టాఫ్ (NICU, ICU, WARD), ఆయాలు, వార్డ్ బాయ్స్ కావలెను. సంప్ర॥ సెల్ : 9505552361, 9618877557.
KC-222

→ గుంటూరు సిటీ కొత్తపేటలోని చంద్ర మెడికల్స్ నందు పని చేయుటకు సిబ్బంది 3 కావలెను. జీతం : 9000 to 13000. సంప్ర॥ 7995547155, 9246433554.
AJG-191146

→ చేబ్రోలులోని మా స్కూలు నందు 6th క్లాస్ నుండి 10th క్లాస్ వరకు ఫిజిక్స్ మరియు గణితం బోధించటానికి అనుభవం కలిగిన టీచర్స్ కావలెను. సెల్ : 9642254839.
AJG-191186

→ Telugu, Hin, English, PS, Ns, social for high school and also primary classes. Need Academic Incharges, Cont: Sarojini vidyalayams pulladigunta & prathipadu Guntur(dt). 95425 47509, 9491213407.
AJG-191147

→ కాలేజ్ హాస్టల్ బాయ్స్‌కు ఇన్‌ఛార్జ్ కావలెను. హాస్టల్‌లో ఉండవలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించవలెను. వైష్ణవి జూనియర్ కాలేజ్, స్టేషన్ రోడ్, తెనాలి. సెల్ : 9290769284.
AJG-191354

→ L.K.G. నుండి 10th Class వరకు EM అన్ని సబ్జెక్టులు బోధించుటకు టీచర్స్ కావలెను. శ్రీరాఘవేంద్ర విద్యానికేతన్, మారీసుపేట, తెనాలి. ఫోన్ : 9441641693.
AJG-191180

→ SBI Life Insurance లో Advisory గా జాయిన్ అయి నెలకు 30K to 50K వరకు సంపాదించుకొండి Part / Full Time, సంప్ర॥ 8374660183.
AJG-184199

→ గుంటూరులో బార్ & రెస్టారెంట్ నందు పని చేయుటకు (P/F) వెయిటర్స్ / సప్లయర్స్ కావలెను. వసతి + భోజనం సదుపాయం కలదు. సంప్ర॥ 8143198968, 9573271161.
AJG-184771

→ S.M.R. మార్కెటింగ్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. లక్ష్మీపురం మెయిన్‌రోడ్డు Opp హోలీ టోటిక్ రమ్య అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెంబర్ 205. గుంటూరు. 9440271577, 8309203587
RK-2393

EDUCATION

→ DSC- SGT & SC: SA : Telugu, Hindi, Maths, Social, Biology, Class Starts : 20/06/2024, శ్రీ వర్ధని కోచింగ్ సెంటర్, 2/6 బ్రాడీపేట, గుంటూరు. ఫోన్ : 9440214612, 9553534072.
RK-2394

SPOKEN ENGLISH

→ ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు : సులభంగా మాట్లాడండి 5 రోజులు ఆఫ్ / ఆన్‌లైన్ క్లాసులు వాట్సాప్ ద్వారా రేపటి నుండి హాజరుకాండి, ప్రామాణిక 10/4, అరండల్‌పేట, మాలకొండయ్య కాలనీ, గుంటూరు. సెల్ : 94405 39029
AJG-191145

బిజినెస్ ఆఫర్

→ నెలకు లక్ష రూపాయలు. ఆపైన 1 సం॥నకు 25 లక్షలు, ఆపైన సంపాదించవలసిన అవసరం ఉన్నాదా. అయితే ఈ నెంబరుకు కాల్ చేయండి. 9949796940. అడ్రస్ : విజయా శాండిల్ ఉడ్ ఫాం లాండ్స్, కానూరు
AJB-194708

బోర్ వెల్స్

→ విజయ బోర్ వెల్స్ : 4-1/2, 6-1/2; 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర॥ హరిహర మహల్ ఎదురుగా L.V.R. క్లబ్ ప్రక్కన, గుంటూరు. సంప్ర॥ 98662 22717, 98481 83887.
AAA-9407

చెదల నివారణ

→ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5 సం॥ గ్యారంటీ. AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నం బజార్, గుంటూరు. ఫోన్ : 8978672824, 9848131213
SAAA-754

ఫైనాన్స్

→ పర్సనల్, వ్యవసాయ భూములకు, రైతులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు, ఇండస్ట్రీలకు తక్కువ వడ్డీకే ఫైనాన్స్ ఇవ్వబడును. సెల్ : 9063290864
AJD-186702

కొనబడును

→ పాత విపుల మాస పత్రికలు మరియు పాత అపరాధ పరిశోధన (అపస) మాస పత్రికలు కొనబడును. సంప్రదించండి : 9502973568 (WhatsApp also)
AJG-191123

రియల్ ఎస్టేట్

→ రాజధాని, అమరావతిని ఆనుకొని ఉన్న పెదపరిమి ఇళ్లకు అనుకుని CRDA Approvalతో స్పాట్ రిజిస్ట్రేషన్, గజం 25000/- మరియు తాడికొండలో గజం 15000/-, Call : 7036701345.
AJG-191140

→ శ్రీసాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ, గుంటూరు, రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ స్థలాలు, బిల్డింగ్స్ కొను॥, అమ్ము॥ మరియు లోన్స్ కొరకు సంప్ర॥ చంద్రమౌళి నగర్, 7/2, ఎన్టీఆర్ స్టేడియం మెయిన్ గేటు ఎదురు రోడ్డు, సంప్ర॥ 98490 38672, 81869 46260.
AJG-191274

స్థలం అమ్మకము

→ విజయవాడ - గన్నవరం Airport ఎదురుగా కేసరపల్లి Medha IT Park సమీపములో R.S. No. 119/3 నందు (900 + 900) 1800 Sq. Yards Site అమ్మకం. సంప్ర : 95029 69855
AJB-034

PLOTS FOR SALE

→ రాజధాని, అమరావతి-ధరణి కోట బుద్ధుని విగ్రహానికి దగ్గరలో MSL డెవలపర్స్ వారి బృందావనం, CRDA అప్రూవల్ లే అవుట్‌లో 317 చ.గ నుండి 632 చ.గల వరకు ఓపెన్ ప్లాట్లు అమ్మకమునకు కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 99485 58089.
AJG-71

→ రాజధాని గుంటూరు విజయవాడలో 15 వెంచర్లలో CRDA ఫ్లాట్స్ పూలింగ్ ల్యాండ్స్ అపార్ట్‌మెంట్స్ మీకు అందుబాటు ధరలలో కలవు. సెల్: 93904 51999
AJO-183929

ఇల్లు అమ్మకము

→ తెనాలి సంఘం జాగర్లమూడి 156 గ.లలో నూతనంగా నిర్మించి గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న కొత్త డాబా ఇల్లు అమ్మకమునకు కలదు. సెల్ : 9949619655.
AJG-191359

FLAT FOR SALE

→ దేవాపురం, 3వ లైను, ఆకుల రెసిడెన్సీ FF2- 1200 Sft, 2BHK, పూజ గది, కిచెన్ తూర్పు ఫేస్, 1 కార్ పార్కింగ్‌తో అమ్మకం. సంప్ర॥ 8309115723.
AAA-9437

→ Maha Towers Inner Ring RD, Near YSR Statue Fully furnished 3Bhk, 3BR, 2538 sft with 404. 44 yds share 2 car parking. Cont: 8309115723.
AAA-9436

→ గుంటూరు అమరావతి రోడ్డు శివగ్రీన్ వ్యాలీలో 3BHK, 202 ఫ్లాట్, బ్లాక్ 1600 అ॥, తూర్పు ఫేసింగ్ ఫుల్ ఫినిష్డ్, కార్ పార్కింగ్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 98499 73373.
AAA-9435

→ గుంటూరు, బ్రాడీపేట 6/7, ఎం.జి.హై స్కూల్ వెనుక, రాజ్యలక్ష్మీ శారద నివాస్ Flt.No: 3C, 1200 Sft (కామన్ ఏరియా), 1100 Sft ప్లింత్ ఏరియా, 2bhk- జనరేటర్, లిఫ్ట్, 4 వీలర్ పార్కింగ్, టూ వీలర్ పార్కింగ్, సీసీ టీవీ సౌకర్యం కలవు. సంప్ర॥ 9705908024.
AJG-191132

→ గుంటూరు, విద్యానగర్ 3/10వ లైనులో శ్రీ భార్గవ కన్‌స్ట్రక్షన్స్ నందు 2800 చ.అ.ల 3bhk ఫ్లాట్స్ ఫుల్ ఫినిషెడ్, రెడీ టు ఆక్యూపై. 7989456509, 95427 57575
AAA-9207

→ గుంటూరు, కోరిటెపాడు సాయిబాబా రోడ్ 4వలైనులో శ్రీ భార్గవ కన్‌స్ట్రక్షన్స్ నందు 1150 2 bhk & 1660 3bhk ఫ్లాట్స్ ఫుల్ ఫినిషెడ్, రెడీ టు ఆక్యూపై. 7989456509, 95427 57575
AAA-9208

→ గొప్ప సువర్ణావకాశం ! అమరావతి రాజధానిలో తూర్పు, పడమర ఫేసింగ్‌లలో 1050 మరియు 1100 చ.అ.ల 2BHK, ఫ్లాట్స్ అమ్మకం. చ.అ. 3,499/-లకే 2 A/C లు ఫ్రీ, ఈ అవకాశం 15/06/24 వరకు మాత్రమే. సంప్ర॥ 98660 30052, 94407 57597.
NAM-63

→ గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డు, భగత్‌సింగ్ బొమ్మ దగ్గరలో రెడీ టూ ఆక్యూపై 3BHK - 2400 Sft, 2BHK - 1150 Sft, ఫుల్లీ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ అమ్మకం. సంప్ర॥ 9490960449.
AA-818

అద్దెకు

→ అరండల్‌పేట, 13/2 షాపు/ఆఫీసు మొదటి రెండవ అంతస్తులు attached bathrooms : 9490187580
AJH-0291

కమర్షియల్

→ తెనాలి బుర్రిపాలెం రోడ్‌లో గుప్తా కాలేజ వద్ద 1 ఎకరం విస్తీర్ణంలోని బిల్డింగ్ స్కూల్స్ / కాలేజి / హాస్టల్స్‌కు అనువైనది. అమ్మకం / అద్దెకు. సంప్ర॥ 9440220551, 85005 14024
AJG-191172

లీకేజీ సమస్యలా?

→ బాత్‌రూమ్ లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్ క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్ ఎటువంటి లీకేజీపైనైనా 100% గ్యారంటీతో కెమికల్‌లింగ్ చేయగలము. సంప్ర॥ 9642458892
AJG-191115

బిల్డింగ్ డిమాలిష్

→ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగుల గొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. వెంటనే సంప్ర॥ 97032 90782, 9700442419
SAAA-757

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

పల్నాడులో ప్రశాంత వాతావరణం నెలకొల్పుతాం

● వరికిపూడిశెల, లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తి చేస్తాం ● మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

మాచర్లటౌన్, జూన్ 15: పల్నాడులో ప్రశాంత వాతావరణం నెలకొల్పుతామని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిచిన తరువాత శనివారం మొట్టమొదటిసారిగా ఆయన భారీ విజయోత్సవ ర్యాలీతో మాచర్ల నియోజకవర్గంలో అడుగుపెట్టారు. మాచర్ల పట్టణ శివారులోని రాయవరం జంక్షన్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. ఘన విజయాన్ని అందించిన మాచర్ల నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ రాష్ట్రానికి అభివృద్ధి కావాలి. బానిస సంకెళ్ల నుంచి బయటపడాలనే ఉద్దేశ్యంతో ప్రజలంతా ఎన్డీఏ కూటమికి అఖండ మెజార్టీతో 164 సీట్లు అందించి ఆశీర్వదించారన్నారు. తమ ప్రభుత్వం రాజధాని, నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. మాచర్ల నియోజకవర్గంలో ప్రత్యేకంగా వరికపూడిశెల ప్రాజెక్ట్ పూర్తి చేస్తామన్నారు. బుగ్గవాగు నుంచి మాచర్ల పట్టణానికి మంచినీటిని అందిస్తామన్నారు. పేదలు, గర్భిణుల కోసం పట్టణంలో మెరుగైన వైద్యసేవలను అందించేందుకు 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. పల్నాడు ప్రాంతానికి వీలైనన్నీ విద్యా సంస్థలు తీసుకొస్తామన్నారు. మాచర్ల పట్టణాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. పట్టణంలో మహిళల కోసం మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలో అనుపు, జెర్రివాగు, పేటసన్నిగండ్ల, ధర్మవరం లిఫ్ట్ ఇరిగేషన్లను పూర్తి చేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయాలకు దూరంగా ఉంటానన్నారని, మాట మీద ఎంత వరకు నిలబడతారో చూద్దామన్నారు. దుర్గి మిర్చి యార్డును అభివృద్ధి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కుడి కాలువ ద్వారా అవకాశం ఉన్న చోట్ల లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తి చేస్తామన్నారు. వైసీపీ కవ్వింపు చర్యలకు పాల్పడుతోందని, పద్ధతి మార్చుకోకపోతే చూస్తూ ఊరుకోమని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు.

జగన్ మద్యం అక్రమాలు, అరాచకాలపై దర్యాప్తు అవసరం

● ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన ప్రత్తిపాటి



చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియ జేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పల్లారావు

చిలకలూరిపేట అర్బన్, జూన్ 15: మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మద్యం అక్రమాలు, అరాచకాలపై లోతైన దర్యాప్తు అవసరమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. కేవలం తన అక్రమార్జన కోసం లక్షల మంది ప్రజల ఆరోగ్యాన్ని బలిపీఠం పైకినెట్టిన దుర్మార్గులకు తగిన శాస్త్రి జరిగితీరాలన్నారు. ఇదే సమయంలో ఐదు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని గుల్లచేసిన జే బ్రాండ్ మద్యం దుష్పరిణామాలపై గ్రామ గ్రామాన అధ్యయనాలు చేయించి తగిన దిద్దుపాటు చర్యలు తీసుకోవాల్సిన అవసరం కూడా ఉందన్నారు. శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రత్తిపాటి పుల్లారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలి ఐదు సంతకాలతోనే రాష్ట్ర వ్యాప్తంగా సంబరాల వాతావరణం తీసుకువచ్చిన చంద్రబాబుకు ఆయన పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఐదు నిర్ణయాల ద్వారా సీఎం అంటే ప్రజాసేవకుడు అని చంద్రబాబు చాటిచెప్పారని ప్రత్తిపాటి కితాబు ఇచ్చారు. ఐదు సంవత్సరాల క్రితం ప్రజావేదిక కూల్చివేతతో పాలన మొదలుపెట్టిన సైకోకు, మొదటి రోజే ప్రజల మనసులు చూరగొన్న సంక్షేమ సారథికి మధ్యనున్న తేడాను అందరూ గమనిస్తున్నారన్నారు.

హ్యాండ్‌లూమ్ టెక్నాలజీలో స్పాట్ అడ్మిషన్లు

గుంటూరు(విద్య), జూన్ 15: ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ(వెంకటగిరి) కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ సంస్థలో హ్యాండ్‌లూమ్స్ అండ్ టెక్‌టైల్స్ టెక్నాలజీలో 3 సంవత్సరాల డిప్లొమా కోర్సులో శిక్షణ ఇచ్చి కేంద్ర ప్రభుత్వ జౌళిశాఖ వారిచే సర్టిఫికెట్స్ జారీ చేస్తారు. ఈ సంస్థలో దక్షిణ భారత దేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులకు ప్రవేశాలు కల్పించబడతాయి. ఇతర సమాచారం కోసం, స్పాట్ అడ్మిషన్ల కోసం 9441795408, 9866169908, 9010243054 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

టీడీపీ కార్యకర్తపై మోపిదేవి అనుచరులు దాడి



దాడికి గురైన బొమ్మిడి నాగరాజు

రేపల్లె, జూన్ 15: సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాభావానికి గురికావటంతో జీర్ణించుకోలేని మోపిదేవి అనుచరులు శనివారం ఎన్నికల్లో క్రియాశీలకంగా వ్యవహరించిన టీడీపీ నాయకులపై హత్యాయత్నం చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. నిజాంపట్నం గ్రామంలో టీడీపీ నాయకులు బొమ్మిడి రామకృష్ణ అనుచరుడు బొమ్మిడి నాగరాజుపై మోపిదేవి అనుచరులైన మోపిదేవి చరణ్, కన్నా నాగబాబు, మచ్చా మల్లికార్జున, బి.వెంకటవర్మ, సన్నీ అనే వ్యక్తులు కర్రలు, రాడ్లతో తీవ్రంగా గాయపరిచారు. చుట్టుపక్కల వారు చూసి కేకలు వెయ్యటంతో వైసీపీ మూకలు పారిపోయారు. వళ్ళంతా రక్తంతో నాగరాజును హుటాహుటిన రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువచ్చారు. వైద్యులు చికిత్స అందించారు. రూరల్ సీఐ మల్లికార్జునరావు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న దాడిగల కారణాలపై నాగరాజును అడిగి తెలుసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గుంటూరు జిల్లా వాసుల మృతి

చెన్నై, జూన్ 15(ఆంధ్రజ్యోతి): తిరువణ్ణామలై జిల్లాలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గుంటూరు జిల్లా వాసులు మృతి చెందారు. గుంటూరు జిల్లాకు చెందిన శశిధర్ (39), తన బంధువులతో కలసి తిరువణ్ణామలై అన్నామలైయార్ ఆలయానికి కారులో బయలుదేరారు. తిరువణ్ణామలై జిల్లా వసూల గ్రామం వద్ద అదుపు తప్పిన వాహనం రోడ్డుపక్కనే వున్న చింతచెట్టును వేగంగా ఢీకొంది. ఈ ఘటనలో వాహనం నుజ్జునుజ్జు కాగా, శశిధర్ భార్య కల్యాణి(33), కుమార్తె రిషిత(8), బంధువు రవి(24) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందారు. కారు డ్రైవింగ్ చేసిన శశిధర్, ఆయన కుమారుడు రామచంద్ర(11), బంధువు ఈశ్వరి(62) తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కారు శిధిలాల మధ్య వున్న మృతదేహాలను వెలికితీసి, క్షతగాత్రులను తిరువణ్ణామలై ప్రభుత్వ వైద్యకళాశాలకు తరలించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.80 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	150, 159,170
చికెన్ విత్ స్కిన్	290.00
చికెన్ స్కిన్ లెస్	300.00

టిప్పర్ చెట్టుకు ఢీకొని డ్రైవర్ మృతి



మృతి చెందిన డ్రైవర్ లక్ష్మయ్య

వినుకొండటౌన్, జూన్ 15: ప్రమాదవశాత్తు టిప్పర్ చెట్టుకు ఢీకొని డ్రైవర్ మృతి చెందిన ఘటన మండలంలోని శివాపురం సమీపంలోని మామిడి తోటవద్ద శనివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా, త్రిపురాంతకం మండలం ఎండ్లూరివారి పాలెం చెందిన కొల్లి లక్ష్మయ్య (45) గ్రామ సమీపంలోని ఇటుకల మట్టిని టిప్పర్ సాయంతో వినుకొండలో అన్‌లోడ్ చేశారు. తిరిగి స్వగ్రామానికి ప్రయాణిస్తుండగా శనివారం తెల్లవారుజాము శివాపురం సమీపంలోని మామిడి తోటవద్ద ప్రమాదవశాత్తు టిప్పర్ చెట్టుకు ఢీ కొనడంతో లక్ష్మయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకుని మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ వైద్యశాకు తరలించారు. మృతుడికి భార్య పేరమ్మ, ఇరువురు కుమారులు ఉన్నారు.



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ తదితరులు

విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేత

పిట్టలవానిపాలెం, జూన్ 15 : మండల పరిధిలోని ఖాజీపాలెం, మంతెన సుబ్బరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేముల భూపతిరావు ఆధ్వర్యంలో శనివారం పాఠ్య పుస్తకాలను ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే నరేంద్రవర్మ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో విద్యనభ్యసించాలని, ప్రభుత్వం అందించే మౌలిక విద్యను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలుత పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేముల భూపతిరావు, వ్యాయమ ఉపాధ్యాయుడు షేక్ కరీముల్లా, ఉపాధ్యాయులు దుశ్శాలువాతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీనాయకులు, మాజీ సర్పంచ్ మంతెన శ్రీదేవి కృష్ణమూర్తిరాజు, ఖాజీపాలెం గ్రామ టీడీపీ అధ్యక్షుడు దండు శ్రీనివాసరాజు, టీడీపీ యువనాయకుడు కొత్తపల్లి పృధ్వీరాజు, జి.వర్మరాజు, మాజీ కోఆప్షన్ సభ్యులు మద్దాల డేవిడ్, ఈవోపీఆర్డీ కె.పద్మజ, సూపరింటెండెంట్ మధుసూదనరెడ్డి, ఖాజీపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, సచివాలయ, పంచాయతీ సిబ్బంది తదితరులు మండలంలోని టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● పిట్టలవానిపాలెం, జూన్ 15 : విద్యను కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని పిట్టలవానిపాలెం మండల తెలుగుమహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరియా నేటసోపాటి అన్నారు. మండలంలోని సంగుపాలెం గ్రామపంచాయతీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించి సంగుపాలెం గ్రామసర్పంచ్ ఎనికేపల్లి శివకుమారితో కలిసి శనివారం విద్యార్థులకు ప్రభుత్వ పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బర్మా పీటర్‌పాల్, బాపట్ల నియోజకవర్గ రైతు కమిటీ కార్యదర్శి బర్మా రమేష్, కర్లపాలెం మండల జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి పాల్గొన్నారు.



అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్, బాపట్ల డీఎస్పీ మురళీకృష్ణకు ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

సమష్టి కృషితోనే సమర్థవంతంగా ఎన్నికలు

బాపట్ల, జూన్ 15 : జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించిన పోలీసు అధికారులతో ఎస్పీ వకుల్ జిందాల్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వహించిన 66 మంది పోలీసులకు ప్రశంసపత్రాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఎస్పీ మాట్లాడుతూ సమష్టి కృషి వలనే ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించగలిగామన్నారు. ఎస్పీ వకుల్ జిందాల్ ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఎప్పటికప్పుడు తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేయటం వలనే ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించగలిగామని పోలీసు అధికారులు తెలిపారు. ముందస్తుగా పటిష్టమైన భద్రత చర్యలు తీసుకున్నప్పటికి అక్కడక్కడ చెదురుమదురు ఘటనలు చోటు చేసుకున్నాయని అయినప్పటికి పోలీసు అధికారులు వేగంగా స్పందించి శాంతిభద్రతలను పరిరక్షించారని ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు. అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్, రేపల్లె డీఎస్పీ టి.మురళీకృష్ణ, చీరాల డీఎస్పీ ఎస్.ప్రసాద్, బాపట్ల డీఎస్పీ సీహెచ్ మురళీకృష్ణ, సీసీఎస్ డీఎస్పీ టి.జగదీష్‌నాయక్, ఏఆర్ డీఎస్పీ ఎస్.చంద్రమోహన్, 14 మంది సీఐలు, ఇద్దరు ఆర్ఐలు, 9 మంది ఎస్సైలు, 35 మంది పోలీసు సిబ్బందికి ప్రశంసపత్రాలు, జ్ఞాపికలు అందజేసి ఎస్పీ అభినందించారు. అనంతరం ఎస్పీని పోలీసు అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు.

జిల్లాలో గోవధ నిషేధం : ఎస్పీ

బాపట్ల, జూన్ 15 : గోవధ నిషేధ చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు.. ఈ విషయమై శనివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 17వ తేదిన బక్రీద్ పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్ఠభద్రత చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. మసీదులు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. గోవులను వధించటం పూర్తిగా నిషేధమని ఎస్పీ తెలిపారు. మతసామరస్యానికి భంగంకలిగించేవిధంగా ఎవరైన రెచ్చగొట్టే ప్రసంగాలు చేసినా, సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టినా కఠిన చర్యలు తప్పవన్నారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, ఏదైనా అవాంఛనీయ సంఘటనలు ఉత్పన్నమయ్యే పరిస్థితులు ఉంటే వెంటనే ప్రజలు సమీప పోలీసుస్టేషన్‌కు లేదా డయల్ 100, 112కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు.

ఉపాధి కూలీలకు పెండింగ్ డబ్బులు విడుదల చేయాలి

బాపట్ల, జూన్ 15 : జిల్లా వ్యాప్తంగా ఉపాధి కూలీలకు పెండింగ్‌లో ఉన్న డబ్బులు వెంటనే విడుదల చేయాలని, ఉపాధిపనులు రెండు ఫొటోలు తీసేవిధానాన్ని రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి.కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. మండలంలోని అప్పికట్ల, భర్తిపూడి, ఈతేరు, గుడిపూడి గ్రామాలలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీణ పథకం పనులను శనివారం ఆయన పరిశీలించి అక్కడ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేట్‌లు షేక్ మస్తాన్ వలి, రత్తయ్య, అరుణ, యోహానురాజు, రాజ్యలక్ష్మీ పాల్గొన్నారు.

వెదుళ్ళపల్లి గేటు మూసివేత

బాపట్లరూరల్, జూన్ 15 : బాపట్ల మండలం వెదుళ్ళపల్లి గ్రామంలోని పూలమార్కెట్ వద్దగల రైల్వే గేటు ఈనెల 21వ తేదీ వరకు మూసివేస్తున్నట్లు శనివారం రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. రైల్వే ట్రాక్ మరమ్మతుల నిమిత్తం శనివారం నుంచి రాకపోకలు నిలిపివేయటం జరుగుతుందన్నారు.

ప్రతి నియోజకవర్గంలో లక్ష మొక్కలు నాటాలి

● ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్



ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్‌కు పూలమొక్క అందజేసి సత్కరిస్తున్న టీడీపీ మహిళా నాయకులు

బాపట్ల, జూన్ 15 : బాపట్ల పార్లమెంట్ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో లక్ష మొక్కలు చొప్పున నాటాలని ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. స్థానిక ఎం.ఎస్సార్ కళ్యాణ మండపంలో శనివారం బూత్ ఏజెంట్‌లు, చీఫ్ ఏజెంట్‌లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ మొక్కలు విస్తృతంగా నాటి పెంచటం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించవచ్చు అన్నారు. తనను కలిసేందుకు వచ్చే ప్రతి ఒక్కరు ఒక నోట్‌పుస్తకం లేదా ఒక మొక్క తీసుకురావాలని కోరారు. అనంతరం పార్లమెంట్ పరిధిలోని ఆయా నియోజకవర్గాల నాయకులు ఎంపీని ఘనంగా సత్కరించారు. పూలమొక్కలు, పుస్తకాలు అందజేశారు. సీనియర్ నాయకులు దొప్పలపూడి రామ్మోహనరావు, కళ్ళం హరినాధరెడ్డి, భీమా లీలాకృష్ణ, టీడీపీ పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజనీ, జీవన్, మహిళానాయకులు కూచిపూడి ఝాన్సీరాణి, షేక్.నజ్మా, దగ్గుమల్లి రాణి, నాయకులు శరత్‌చంద్ర, రోశయ్య పాల్గొన్నారు.

ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్‌కు శుభాకాంక్షలు

పిట్టలవానిపాలెం, జూన్ 15 : బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్‌ను బాపట్ల పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ ఖాశీం శనివారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాలతో, పూలబొకేతో ఘనంగా సత్కరించారు. బాపట్ల ఎంపీగా ఘన విజయం సాధించటం ఎంతో సంతోషదాయకమని మహ్మద్ ఖాశీం అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

కష్టజీవుల కవి శ్రీశ్రీ : డాక్టర్ పీసీ.సాయిబాబు

బాపట్ల, జూన్ 15 : సామ్యవాద సమాజనిర్మాణానికి తన కలాన్ని, గళాన్ని అంకితం చేసిన గొప్పకవి శ్రీశ్రీ అని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు అన్నారు. శ్రీశ్రీ వర్ధంతిని శనివారం ఫోరం ఆధ్వర్యంలో స్థానిక సరస్వతీమెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. శ్రీశ్రీ పై వచ్చిన నూతన పుస్తకాలను విద్యార్థినులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.రమాదేవి, సంస్కృత ఉపాధ్యాయులు బొడపాటి కృష్ణ, విద్యార్థినీలు పాల్గొన్నారు.

● తెలుగు సాహితీ జగత్తులో శ్రీశ్రీ ఒక నూతన ప్రభంజనాన్ని సృష్టించారని, ఎక్కడో ఊహలోకాల్లో విహరిస్తున్న తెలుగు సాహిత్యాన్ని వాస్తవ లోకంలోకి తీసుకొచ్చిన ఆధునిక కవితా వైతాళికుడు శ్రీశ్రీ అని సాహితిభారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ శనివారం అన్నారు. శ్రీశ్రీ వర్ధంతి సభలో సాహితిభారతి కోశాధికారి ఆదంషఫిం, సాహితిభారతి ఉపాధ్యక్షుడు మర్రిమాల్యాద్రి, డాక్టర్ శ్రీనివాస్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, రచయితలు తదితరులు శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

రైతులు భూసార పరీక్షలపై అవగాహన పెంచుకోవాలి

బాపట్లరూరల్, జూన్ 15 : రైతులు భూసార పరీక్షలపై అవగాహన పెంచుకోవాలని బాపట్ల ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎం.ఉషా అన్నారు. దళిత బహుజన రీసెర్చ్‌సెంటర్ బాపట్ల ఆధ్వర్యంలో బాపట్ల మండలం మూలపాలెం గ్రామంలో రైతులకు భూసార పరీక్షలపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకొని భూమిలో ఉన్న లోపాలను తెలుసుకున్నప్పుడే పైర్లలో అధిక దిగుబడి తెచ్చుకొనవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రీసోర్స్ సెంటర్ రీజనల్ కోఆర్డినేటర్ డి.కోటేశ్వరరావు, మూలపాలెం గ్రామవ్యవసాయ సహాయకులు మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

● వేమూరు, జూన్ 15 : స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలోని అగ్రి టెస్టింగ్ ల్యాండ్ కార్యాలయంలో శనివారం మండల వ్యవసాయశాఖ అధికారి సునీత అధ్యక్షతన వీఏఏలు, డీలర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి హాజరైన బాపట్ల జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయం ఏడీఏ ప్రవీణ మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందించే సేవలను ఎప్పటికప్పుడు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి అర్హులైన రైతులందరికీ వాటిని వినియోగపరిచే విధంగా పని చేయాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఏవో సునీత, వీఏఏలు, ఏఈవోలు, డీలర్లు పాల్గొన్నారు.

● చుండూరు జూన్ 15 : ఖరీఫ్ సీజన్‌లో రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని బాపట్ల రూరల్ ఏడీఏ శ్రీలక్ష్మి తెలిపారు. మున్నంగివారిపాలెం రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారులతో కలసి మండలంలోని డీలర్లకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీలర్లు విక్రయాలు జరిపేటప్పుడు ఖచ్చితమైన ధరలతో కూడిన బిల్లులు ఇవ్వాలని, విత్తనాలు విక్రయించేటప్పుడు ముందుగానే మొలకల శాతాన్ని నిర్ధారించుకుని ఖచ్చితమైన అనుమతులతో విత్తనాల అమ్మకాలు జరపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరువాక శాస్త్రవేత్త రాధాకృష్ణ, డాట్ కేంద్రం శాస్త్రవేత్త మురళీధర్‌నాయక్, మండల వ్యవసాయాధికారి ఏసుబాబు, మండల వ్యవసాయ సహాయకులు, డీలర్లు పాల్గొన్నారు.

● అమృతలూరు, జూన్ 15 : ఎరువుల డీలర్లు స్టాకు రిజిష్టర్ తప్పని సరిగా మెయింటెన్ చేయాలని ఏడీఏ శ్రీలక్ష్మీ అన్నారు. మండల పరిధిలోని ఎరువుల డీలర్లు, వీఏఏలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రైతులకు తమ భూమి విస్తీర్ణంను బట్టి ఎరువులు అందజేయాలన్నారు. డాట్ శాస్త్రవేత్త జయరాధాకృష్ణ మాట్లాడుతూ మట్టి నమూనాల సేకరణ ఫలితాల విశ్లేషణపై వీఏఏలకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డాట్ సెంటర్ కో ఆర్డినేటర్ బాలమురళీధర్, విజయనిర్మల, ఏవో లోకేశ్వరి, ఏఈవోలు, వీఏఏలు, తదితరులు పాల్గొన్నారు.

మోపిదేవికి చేరిన పాదయాత్ర

మోపిదేవి/అవనిగడ్డ రూరల్, జూన్ 15: టీడీపీ కూటమి అధికారంలోకి రావడం, బాపట్ల ఎమ్మెల్యేగా నరేంద్రవర్మ గెలవడంతో కర్లపాలెం మండలం పెదపులుగువారిపాలెం నుంచి మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానానికి శనివారం 100 మంది టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాదయాత్రగా తరలివచ్చి, స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం పులిగడ్డ బ్రిడ్జి వద్దకు చేరుకున్న వారికి నియోజకవర్గ యువనాయకుడు మండలి వెంకట్రామ్ ఘన స్వాగతం పలికి వారిని ఘనంగా సత్కరించారు. అక్కడ నుంచి మోపిదేవి వద్దకు చేరుకున్న వారికి టీడీపీ, జనసేన నేతలు ఘన స్వాగతం పలికారు. మోపిదేవిలో రావి రత్నగిరి, డొకిపర్తి బాలకోటేశ్వరరావు, భోగిరెడ్డి సాంబయ్య, ఉప్పాల యేసు, బల్లా సీతారామ ప్రసాద్ స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి యూటీఎఫ్ ప్రోత్సాహం

కర్లపాలెం, జూన్ 15 : మండలంలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన చింతాయపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి షేక్ రెహాన్, యాజలి ఉన్నత పాఠశాల విద్యార్థి రేవంత్‌కుమార్, వై.సిరిలకు మండల యూటీఎఫ్ తరుపున విద్యార్థులకు మిఠాయిలు తినిపించి కాలేజి బ్యాగ్‌లు, వాటర్ బాటిళ్ళను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు బి.వి.శ్రీనివాస్, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, ఇ.పోలీసురావు, సీహెచ్ ప్రభాకర్, కె.సతీష్‌కుమార్, బి.శ్రీనివాసరావు, సీహెచ్ అజయ్‌కుమార్, జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అకాల వర్షం, భారీ గాలులకు కూలిన చెట్లు

అమృతలూరు, జూన్ 15 : వర్షానికి తోడు భారీ గాలులు తోడవడంతో భారీ వృక్షాలు నేలకొరిగి ట్రాఫిక్ నిలిచిపోయింది. మండల పరిధిలోని అమృతలూరు-చెరుకుపల్లి ప్రధాన రహదారిలో, గోవాడ-అమృతలూరు గ్రామాల మధ్య శనివారం సాయంత్రం కురిసిన వర్షం, గాలులకు రహదారి వెంట చెట్లు నేలకొరిగాయి. స్పందించిన అధికారులు రెండు జేసీబీలు, చెట్టును కోసే యంత్రాలతో రోడ్డుపై ఉన్న అడ్డంకులను తొలగించారు.

దేవాలయ భూములకు కౌలు వేలం

కొల్లూరు, జూన్ 15 : దేవాలయ భూముల కౌలు వేలం పాటను కార్యనిర్వహణాధికారి ఎస్.శ్రీనివాసరావు నిర్వహించారు. అనంతవరం గ్రామంలో సప్తకోటేశ్వరరావు దేవస్థానానికి చెందిన 8.51సెంట్లు భూమికి శనివారం కౌలు బహిరంగ వేలం నిర్వహించగా 164 బస్తాల కౌలు చెల్లించే విధంగా పాడారు. గత ఏడాది కంటే 12 బస్తాలు అధికంగా కౌలు లభించినట్లు తెలిపారు. వేణుగోపాలస్వామి దేవస్థానానికి చెందిన 4.59 సెంట్ల భూమిని 86 బస్తాలు, మరో 5.66 సెంట్ల భూమికి రూ. 2.05 లక్షలు కౌలు వేలం జరిగినట్లుగా కార్యనిర్వహణాధికారి చెప్పారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలు ప్రారంభం

పిట్టలవానిపాలెం, జూన్ 15 : మండలంలోని ఖాజీపాలెం కేవీఆర్ కేవీఆర్ అండ్ ఎంకేఆర్ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో శనివారం బాపట్ల రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి రగ్బీ క్రీడా పోటీలను బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ప్రారంభించారు. ఏపీ 9వ అంతర్ జిల్లాల పురుషుల, మహిళల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో 11 జిల్లాలకు చెందిన పురుషుల జట్లు, 4 జిల్లాలకు చెందిన మహిళా జట్లు మొత్తం 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలు శని, ఆదివారం జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ నిర్వాహకులతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేవీఆర్‌కేవీఆర్ అండ్ ఎంకేఆర్ డిగ్రీ కళాశాల పాలకవర్గం అధ్యక్షుడు డాక్టర్ మంతెన నరసరాజు, ఉపాధ్యక్షుడు మంతెన శివరామరాజు, కళాశాల జాయింట్ సెక్రటరి మంతెన కృష్ణంరాజు, కళాశాల ప్రిన్సిపాల్ టి.శివప్రసాద్, చీరాల నాగలక్ష్మి, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నరేంద్రవర్మను సత్కరించిన పారిశుధ్య కార్మికులు

బాపట్ల, జూన్ 15 : ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మను మున్సిపల్ పారిశుధ్య కార్మికులు శనివారం కలిసి సత్కరించారు. ఎమ్మెల్యేగా గెలిచినందుకు అభినందనలు తెలిపారు. అనంతరం తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. తమతోటి కార్మికులు వీధులలో పనిచేయకుండా మేస్త్రీలుగా తమపై పెత్తనం చేస్తూ తిడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నరేంద్రవర్మ మాట్లాడుతూ నాలుగురోజుల్లో పురపాలక సంఘంలో పారిశుధ్య కార్మికులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. పారిశుధ్య కార్మికులు ఉన్నతాధికారుల నివాసాలలో, ప్రతినిధుల నివాసాలలో పనిచేయకూడదన్నారు. పారిశుధ్య కార్మికులు మేస్త్రీలుగా పెత్తనం చేయకుండా చూస్తానన్నారు.

శ్రీ కోదండరామునికి పట్టువస్త్రాలు అందజేత

బాపట్ల, జూన్ 15 : పట్టణంలోని 29వ వార్డు బెస్తపాలెంలో ఉన్న శ్రీకోదండరామాలయంలో శనివారం ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం బెస్తపాలెం యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. యువత నరేంద్రవర్మకు నోట్‌పుస్తకాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చాపా సోమయ్య, తోట నారాయణరావు, గొలపల శ్రీనివాసరావు, ఇనపగోళ్ళ కొండలరావు, కర్పూరపు మురళీ, పులివాసు, సాదు రవళి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బసవయ్యకు ఎమ్మెల్యే నరేంద్రవర్మ నివాళి

బాపట్ల, జూన్ 15 : మండలంలోని కొండుభొట్లపాలెం గ్రామంలో శనివారం చవ్వాకుల బసవయ్య సంస్మరణసభ నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే నరేంద్రవర్మ ఆయన పటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను కొనియాడారు. జనసేన సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి తాతా జయప్రకాష్ నారాయణ, పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజనీ, జీవన్, జికె.నాయుడు, తెలుగు యువత అధ్యక్షుడు ఉమ్మారెడ్డి వెంకటేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు కొండలు, కాటూరి రత్నం, నామన శ్యామ్‌కుమార్, మార్పు ప్రతాప్, నక్కా రోశయ్య, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

డయేరియాపై అప్రమత్తంగా ఉండాలి

భట్టిప్రోలు, జూన్ 15 : వ్యక్తిగత పరిశ్రుభతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించడం, కాచి చల్లార్చిన నీటిని తీసుకోవడంతో డయేరియా వ్యాధి బారినపడకుండా కాపాడుకోవచ్చునని జిల్లా వైద్యాధికారిణి ఎస్.విజయమ్మ అన్నారు. మండలంలోని పెదపులివర్రు పంచాయతీ అక్కివారిపాలెంలో డయేరియాతో పలువురు అస్వస్థతతకు గురయ్యారు. అక్కివారిపాలెం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శనివారం వైద్యశిబిరాన్ని పరిశీలించి ఆమె మాట్లాడుతూ 20 మంది లక్షణాలు ఉన్నట్లు పరీక్షలు నిర్వహించగా ఇద్దరికి డయేరియా లక్షణాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు సీహెచ్ రామలక్ష్మీ, వైద్య సిబ్బంది ప్రభాకర్, రవి, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



చికిత్స పొందుతున్న మహిళను వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా వైద్యాధికారిణి విజయమ్మ

చావలిలో అగ్నిప్రమాదం

● పది ఎకరాల గడ్డి, పశువుల చావడి దగ్ధం

వేమూరు, జూన్ 15 : మండలంలోని చావలి గ్రామంలో శనివారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో పది ఎకరాల గడ్డివామి, పశువుల చావడి పూర్తిగా దగ్ధమయ్యాయి. తాడికొండ సీతమ్మకు చెందిన ఆరు ఎకరాల గడ్డివామి పశువుల చావడి దగ్ధం కాగా గాజుల వెంకటేశ్వరరావుకు చెందిన నాలుగు ఎకరాల గడ్డివామి కూడా పూర్తిగా కాలిపోయింది. వరిగడ్డి వాములలో నుంచి మంటలు ఎగసిపడడంతో గ్రామస్తులు వాటిని అదుపు చేయడానికి చేసిన ప్రయత్నం ఫలించలేదు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకునే సమయానికే వరి గడ్డి పూర్తిగా కాలిపోయింది. దీంతో ఇద్దరు రైతులకు రూ.3 లక్షలకు పైగా నష్టపోయినట్లు అంచనా. ప్రమాదానికి కారణాలు తెలియరాలేదు.

ఆనందబాబుకు పెనుమర్రు టీడీపీ శ్రేణుల అభినందనలు



ఎమ్మెల్యే నక్కా ఆనందబాబును సత్కరిస్తున్న పెనుమర్రు టీడీపీ శ్రేణులు

వేమూరు, జూన్ 15 : వేమూరు శాసన సభ్యునిగా అఖండ మెజార్టీతో విజయం సాధించిన మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబును పెనుమర్రు గ్రామ టీడీపీ శ్రేణులు శనివారం గుంటూరులోని క్యాంపు కార్యాలయంలో సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీ నాయకులు మన్నే పని ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పులివర్తి యాకోబు, దొప్పలపూడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ప్రజాహిత పాలన : విజయబాబు

వేమూరు, జూన్ 15 : రాష్ట్రంలో నియంతపాలన పోయి ప్రజాహిత పాలన ప్రారంభమైందని బాపట్ల పార్లమెంటరీ స్థాయి టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషగిరిరావు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా పించన్ల సొమ్ము పెంపుదలపై మండల పరిధి గ్రామాల్లో ఏడు రోజుల పాటు లబ్ధిదారులకు సమావేశాలు నిర్వహిస్తున్నారు. శనివారం మండలంలోని వరహాపురం గ్రామంలో సర్పంచ్ ఎల్లమాటి స్వాతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయబాబు మాట్లాడుతూ పెంచిన పింఛన్ డబ్బును ఏప్రిల్ నెల నుంచి అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు ఆ మొత్తాన్ని జులై 1వ తేదిన లబ్ధిదారులందరికీ అందించడం జరుగుతుందన్నారు. మైనర్ గ్రామాలైన వరహాపురం గ్రామంలో 350 మంది లబ్ధిదారులకు మేలు జరుగుతోందన్నారు. సమావేశంలో సచివాలయ ఉద్యోగులు, గ్రామస్థాయిలోని టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అనగాని సత్యప్రసాద్‌కు ఉద్యోగుల అభినందనలు



అనగాని సోదరుడు శివప్రసాద్‌కు అభినందనలు తెలుపుతున్న సచివాలయ సిబ్బంది

రేపల్లె, జూన్ 15 : సార్వత్రిక ఎన్నికల్లో అనగాని సత్యప్రసాద్ హ్యాట్రిక్ సాధించి రెవెన్యూ శాఖామంత్రిగా ప్రమాణస్వీకారం చేయటంతో రేపల్లె పట్టణంలోని సచివాలయ, రెవెన్యూ సిబ్బంది, టీడీపీ నాయకులు మంత్రి సోదరుడు శివప్రసాద్‌కు అభినందనలు తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపే విధంగా కృషి చేయాలని వారు కోరారు. ఈసందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే దిశగా అనగాని ముందుంటారని అన్నారు. త్వరలో రేపల్లెకు రానున్నారని అనంతరం నేరుగా మంత్రిని కలవవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వలస పక్షులను టీడీపీలో చేర్చుకోవద్దు : తూనుగుంట్ల



మాట్లాడుతున్న సాయిబాబా

భట్టిప్రోలు, జూన్ 15 : వైసీపీలో ఉంటూ టీడీపీ కార్యకర్తలను నాయకులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులను పార్టీలోకి చేర్చుకునేందుకు అవకాశం ఇవ్వవద్దని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ గెలుపునకు కృషి చేసి నేడు టీడీపీ విజయం సాధించడంతో స్వార్థపు ఆలోచనలతో వారు చేసిన అవినీతి, అక్రమాల నుంచి రక్షణ పొందేందుకు టీడీపీలో చేరేందుకు చేస్తున్న కుటిల యత్నాలను నిరోధించాలన్నారు. ఈ మేరకు సదరు విషయాన్ని రాష్ట్ర పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్ళినట్లు ఆయన తెలిపారు. అవసరమైతే స్థానిక సంస్థల ఎన్నికల ముందు పార్టీలో చేర్పులకు అవకాశం ఇవ్వవచ్చునని ప్రస్తుతానికి ఇలాంటి వారిని పార్టీలో చేర్చుకోవాల్సిన అవసరం ఏముందని సాయిబాబా తెలియజేశారు.

టీడీపీ నేత మురళీకృష్ణను సత్కరించిన సర్పంచ్‌లు



మురళీకృష్ణను సత్కరించిన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు

కొల్లూరు, జూన్ 15 : టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణను పంచాయతీ సర్పంచ్‌లు శనివారం ఘనంగా సత్కరించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బాపట్ల పార్లమెంటు, వేమూ రు అసెంబ్లీ స్థానాలలో అత్యధిక మెజార్టీ సాధించినందుకు మురళీకృష్ణను సర్పంచ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు, పూలమాలలు అందజేసి దుశ్శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. శివారు గ్రామం యాదవపాలేనికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు సైతం మైనేనిని కలసి పూలమాలలు దుశ్శాలువాలతో సత్కరించారు. బాపట్ల పార్లమెంటు ఎస్సీ విభాగం కార్యదర్శి బుర్రి జగన్ జన్మదినం కావడంతో అతనికి మిఠాయిలు తినిపించి దుశ్శాలువాతో మైనేని సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు టి.కృష్ణమోహన్, క్రాప గోపయ్య, గొల్లపూడి వెంకట సుబ్బారావు, పార్టీ కార్యకర్తలు కొలుసు శ్రీనివాసు, డొక్కు మల్లేశ్వరరావు, మల్లిఖార్జునరావు, సుబ్రమణ్యం, మురళీ, శివరాంప్రసాద్, యడ్ల శ్రీనివాసు పాల్గొన్నారు.

‘మేము బడికిపోతాం’ కరపత్రాలు ఆవిష్కరణ

బాపట్ల, జూన్ 15 : మండలంలోని గోపాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో ఎస్.నిరంజన్ శనివారం సందర్శించారు. మేము బడికిపోతాం కరపత్రాలను ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఆరుగురు చిన్నారులను 1వ తరగతిలో చేర్చుకున్నారు. పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. విశ్రాంత ఉపాధ్యాయులు వెంకటరంగం, ఎ.సరోజ దంపతులు తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా పాఠశాలకు బీరువాను బహుకరించారు. ఎంఈవో మాట్లాడుతూ తల్లిదండ్రులు, విద్యార్థులను ప్రతిరోజు పాఠశాలకు పంపించాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు బడుగు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు హర్షతుల్లాబేగ్, వెంకటరంగం, సీఆర్పీలు, మాణిక్యారావు, జాన్‌వెస్లీ పాల్గొన్నారు.

● భట్టిప్రోలు, జూన్ 15 : మండలంలో బడికిపోదాం కార్యక్రమాన్ని విజయవంతం నిర్వహించాలని విద్యార్థులను పాఠశాలలో చేర్పే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఎంఈఓ -2 ఎన్.దేవరాజ్ అన్నారు. మండలంలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బడికి పోదాం కార్యక్రమంలో భాగంగా బాలికా ఉత్సవం పేరిట కార్యక్రమాలను జరపాలన్నారు. హెచ్ఎం మాచర్ల మోహనరావు, గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

● వేమూరు, జూన్ 15 : బడిఈడు పిల్లందరినీ పాఠశాలలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చొరవచూపాలని మండల విద్యాశాఖ అధికారి ఐ.వెంకటేశ్వర్లు తెలిపారు. నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా శనివారం వేమూరు ఎల్ఈ పాఠశాల పరిధిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో అత్యున్నత ప్రమాణాలతో కూడిన ప్రతిభావంతులైన ఉపాధ్యాయులతో విద్యనందిస్తారని, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకాలు అందిస్తారన్నారు. బడిఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయనతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.కిషోర్‌కుమార్, సీఆర్పీ వేణు, ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భర్తీపూడి గ్రామంలో విద్యుత్ చోర్యం

బాపట్ల రూరల్, జూన్ 15 : బాపట్ల మండలం భర్తీపూడి గ్రామంలోని మంచినీటి చెరువు వద్ద ఉన్న విద్యుత్ స్తంభం నుంచి అదేగ్రామానికి చెందిన ఓ వైసీపీ నాయకుడు దొంగతనంగా విద్యుత్‌ను వాడుకుంటున్నారని గ్రామస్తులు తెలిపారు. విద్యుత్ చోర్యం జరుగుతున్న సంఘటన గురించి ఆ ప్రాంత లైన్‌మెన్‌కు గ్రామస్తులు తెలిపినప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఈ విషయంపై బాపట్ల మండల విద్యుత్ ఏఈ కోటేశ్వరరావును వివరణ కోరగా వెంటనే సంఘటనపై విచారణ జరిపి విద్యుత్ చోర్యంకు పాల్పడిన వారిపై తగుచర్యలు తీసుకుంటామని తెలిపారు.

కాలినడకన శింగరకొండకు



తిమ్మాయపాలెం నుంచి శింగరకొండకు కాలినడకన వెళ్తున్న శ్రేణులు
ఏలూరి గెలుపుతో పావులూరు సమీపంలో కొనసాగుతున్న పాదయాత్ర.. మొక్కు తీర్చుకునేందుకు ట్రాక్టర్లతో తరలివెళ్తున్న శ్రేణులు

» మొక్కులు తీర్చుకున్న తిమ్మాయపాలెం, బొమ్మనంపాడు టీడీపీ శ్రేణులు

» గొట్టిపాటి విజయంపై ఆలయానికి కదిలిన నాయకులు, కార్యకర్తలు

అద్దంకి, జూన్ 15 : టీడీపీ అధికారంలోకి రావడం, అద్దంకి ఎమ్మెల్యేగా గొట్టిపాటి రవికుమార్ విజయం సాధించడం, అతనికి మంత్రివర్గంలో స్థానం దక్కడంతో టీడీపీ శ్రేణులు శింగరకొండలో శనివారం మొ క్కులు తీర్చుకున్నారు. పట్టణానికి చెందిన టీడీపీ నేత లు అత్తులూరి రమేష్, దొప్పలపూడి ప్రసాద్, బచ్చుల వాసు, వలి తదితరుల ఆధ్వర్యంలో 116 కొబ్బరికాయ లు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. మండలంలోని తిమ్మాయపాలెం, బొమ్మనంపాడుకు చెందిన టీడీపీ శ్రేణులు శనివారం ఆయా గ్రామాల నుంచి శింగరకొండకు కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. మ హిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తిమ్మాయపాలెం టీడీపీ నేతలు పరిటాల అరుణ శ్రీనివాసరావు, ఏనుగంటి శివ, తోకల రాజేష్, అడుసుమల్లి శ్రీనివాసరావు, సు బ్రహ్మణ్యం, నాగరాజు, పవన్, బొమ్మనంపాడు టీ డీపీ నేతలు మోటుపల్లి నాగేశ్వరరావు, బాబు, నాగరాజు పాల్గొన్నారు.

ఏలూరి గెలుపుపై టీడీపీ నేతల మొక్కులు

ఇంకొల్లు : ఏలూరి సాంబశివరావు గెలుపుతో ప ర్చూరు నియోజకవర్గంలోని కొనరాజు సురేంద్ర ఆధ్వ ర్యంలో కారంచేడు మండలం స్వర్ణపాలెం,కొడవలివారిపాలెం, కేశవరప్పాడు గ్రామ ప్రజలు ఇంకొల్లు మండలం పావులూరు పొలిమేర ఆంజనేయస్వామి గుడి సన్నిధి వరకు పాదయాత్ర చేసి మొక్కులు తీర్చుకున్నారు. రైతులు, మహిళలు, యువత ఉత్సాహంగా పాదయాత్రలో పాల్గొన్నారు. నవ్యాంధ్ర నిర్మాత చంద్రబాబు జై, ఏలూరి జై అంటూ నినాదాలు చేసారు. ప్రధానరహదారిలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి బాణసంచా కాల్చారు. అనంతనం నాగులచెరువు కట్ట వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ కొడాలి కమలాకరరావు, కొడాలి బుచ్చయ్యచౌదరి, గరికపాటి పూర్ణచంద్రరావు, వాసుబాబు, దిలీప్, తాండవకృష్ణ, వెంకటేశ్వర్లు, బత్తిన శ్రీనివాస్, బ్రహ్మాజీ, మంగిశెట్టి సుబ్బారావు, పగడాల కిషోర్, కిషోర్, పున్నయ్య, మహేశ్వరి పాల్గొన్నారు.

రేపు కడవకుదురులో ఓపెన్ క్రాస్ కంట్రీ పోటీలు

చినగంజాం, జూన్ 15 : మండలంలోని కడవకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 17వ తేదీ ఉదయం 5.30 గంటలకు ఓపెన్ క్రాస్ కంట్రీ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భోగిరెడ్డి స్వామిరెడ్డి, కార్యదర్శి మారుబోయిన వెంకటరెడ్డిలు శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో పురుషులకు 10 కిలోమీటర్ల విభాగంలో, స్త్రీలకు 5 కిలోమీటర్ల విభాగంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో మొదటి విజేతలైన ముగ్గురికి నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారలు 16వ తేదీ మధ్యాహ్నం 2గంటల లోపు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ పదో తరగతి సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు వెంట తీసుకొని రావాలని తెలిపారు. పూర్తి వివరాలకు.. 8247318995, 7416825797, 8978482329 సెల్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. కడవకుదురు జడ్పీ పాఠశాల ఆవరణలో గత నెల 1వ తేదీ నుంచి రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్, జిల్లా అథెటిక్స్ స్పోర్ట్స్ అథారిటీ గైడ్‌లెన్స్‌తో కడవకుదురు శ్రీ వెంకటేశ్వర హిందుస్థాన్ స్పోర్ట్స్ క్లబ్, గ్రామ పెద్దల సహకారంతో ఉచిత వేసవి క్రీడా శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఉచిత వేసవి క్రీడా శిబిరం ముగింపు సందర్భంగా క్రాస్ కంట్రీ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్వామిరెడ్డి తెలిపారు.



ఎంపీ కృష్ణప్రసాద్ సత్కరిస్తున్న పంగులూరు నేతలు

ఎంపీ కృష్ణప్రసాద్‌కు శుభాకాంక్షలు

అద్దంకి, జూన్ 15 : ఎంపీ కృష్ణప్రసాద్‌ను టీడీపీ పట్టణ నేతలు శనివారం బాపట్లలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కౌంటింగ్ ఏజెంట్లుగా ఉన్న పట్టణ నేతలు యర్రాకుల రామాంజనేయులు, దాసరి వెంకటసుబ్బారావు, ఇ ర్ల వీరాంజనేయులు, గుంజి విజయ్, గాలి స్వరాజ్, కంచర్ల ఏడుకొండలు తదితరులు ఎంపీ కృష్ణ ప్రసాద్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపీని కలిసిన నాయకులు

పంగులూరు : ఎంపీ కృష్ణప్రసాద్‌ను టీడీపీ నాయకులు శనివారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ కృష్ణప్రసాద్‌ను మండల పార్టీ నేతలు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా డెయిరీ మాజీ చైర్మన్ బాలిన రామసుబ్బారావు, టీడీపీ మండలాధ్యక్షుడు రమేష్, కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, అల్లంనేని బ్రహ్మానందస్వామి, గుదిబండ్ల చినఆదిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వరపర్ల సుబ్బారావు, మాజీ సర్పంచ్ అమృతపూడి ఏసోబు, ఎల్లాల నాగిరెడ్డి, వెంకటరావు పాల్గొన్నారు.

ఆరోగ్య సూత్రాలు పాటిస్తే రోగాలు దూరం

చీరాలటౌన్, జూన్ 15 : సమతుల్యమైన ఆరోగ్య సూత్రాలు పాటిస్తే అనారోగాలు దరిచేరవని ప్రముఖ ప్లాస్టిక్ మరియు కాస్మోటిక్ సర్జన్ డా.సునీత శంకర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కామాక్షి కేర్ హాస్పిటల్‌లో లైపోసెక్షన్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా హాజరయిన వైద్యురాలు పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వయసుకు అనుగుణంగా మాత్రమే బరువు ఉండాలని వివరించారు. అధిక బరువు ఉన్నట్లయితే హాస్పిటల్ నందు ఎటువంటి ఇతర సైడ్ ఎఫెక్ట్‌లు లేకుండా బరువు తగ్గేందుకు లైపో సెక్షన్ వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. వైద్య పరీక్షలకు వచ్చిన వారికి పలు సందేహాలను నివృత్తి చేశారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరక్టర్ డా.తాడివలస దేవరాజ్ మాట్లాడుతూ ప్రజాశ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని అన్ని వేళల్లో అందుబాటులో వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పలువురు హాజరయి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.



విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తున్న అధికారులు

సదుపాయాలను వినియోగించుకోవాలి

చినగంజాం, జూన్ 15 : విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని విద్యాభివృద్ధి చెందాలని రాష్ట్ర ఎంఐఎస్ కోఆర్డినేటర్ హైమారావు అన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో స్టూడెంట్‌ల కిట్ల పంపిణీని శనివారం ఆయన పరిశీలించారు. చినగంజాం జడ్పీ పాఠశాలలోని స్టాక్ పాయింట్‌లో మండలానికి వచ్చిన నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలను షూస్, బెల్ట్‌లను రాష్ట్ర ఎంఐఎస్ కోఆర్డినేటర్ పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. మండల పరిధిలోని 37 పాఠశాలలలోని 3534 మంది విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలోని వి ద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఆయన సీఎంవో, ఎంఈవోలతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా సీఎంవో వెంకటేశ్వరరెడ్డి, ఎంఈవోలు బీ అజయ్‌బాబు, ఎస్.కోటేశ్వరరావు, చినగంజాం జడ్పీ పాఠశాల హెచ్‌ఎం రత్నకుమారి, సీఆర్పీలు పాల్గొన్నారు.

కేఆర్‌కేలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

అద్దంకిటౌన్, మే 15: కట్టా రామకోటేశ్వరరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని సదుపాయాలు ఉన్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ మోహనరావు తెలిపారు. అద్దంకి ప్రాంతంలోని చేరాలనుకునే విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు శనివారం కళాశాల నందు జరిగిన సమావేశంలో బ్రోచర్‌ను అధ్యాపకులతో కలసి ఆయన ఆవిష్కరించారు. కళాశాలలో బీఎస్సీ బోటనీ, మేథమెటిక్స్, కంప్యూట ర్ సైన్స్, బీకాం, కంప్యూటర్స్ అప్లికేషన్స్, బీఏ ఎకనామిక్స్ కోర్సులలో ప్రవేశాలకు దరకాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులు, నిష్ణాతులైన అధ్యాపకులు, సిబ్బందితోపాటు జేకేసీ ద్వారా క్యాంపస్ ప్లేస్‌మెంట్‌ను కల్పిస్తున్నామని మోహనరావు తెలిపారు. వివరాలకు కళాశాలలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మునిసిపల్ అత్యవసర కౌన్సిల్

చీరాలటౌన్, జూన్ 15 : చీరాల మునిసిపల్ కౌన్సిల్ హాలులో శనివారం అత్యవసర కౌన్సిల్ సమావేశం ప్రశాంతంగా జరిగింది. కార్యక్రమానికి మునిసిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు అధ్యక్షత వహించగా, అజెండాలోని 11 అంశాలకు గాను 9 అంశాలను ఆమోదిస్తూ ముగించారు. మిగిలిన రెండు అంశాలు పురపాలక సంఘానికి చెందిన పీఎస్ఆర్ కాంపెక్స్‌లోని ఖాళీ స్థలాల లీజు రెన్యువల్‌కు సంబంధించినవి కావడం విశేషం. సమావేశంలో మునిసిపల్ అధికారులు పలువురు కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైస్ చైర్మన్ జైసన్‌బాబు

మత్స్యకారులకు అండగా ఉంటాం

వాడరేవు(చీరాలటౌన్), జూన్ 15 : మత్స్యకారులకు అండగా ఉండి సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తానని మా జీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. సంధికాలం పూర్తయి వేట ప్రారంభించడం తో శనివారం వాడరేవు గ్రామానికి చేరుకుని వా రితో సమావేశం నిర్వహించారు. సమస్యలు ఎదురయితే ఆయన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

చీరాలటౌన్, జూన్ 15 : కోర్టు ప్రాంగణంలో ఈనెల 29వ తేదీన నిర్వహించే జా తీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని సీనియర్ సివిల్‌న్యాయాధికారి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం.సుధ అన్నారు. విలువైన సమయాన్ని కక్షలతో వృథా చేసుకోవద్దని సూచించారు. అ న్ని క్రిమినల్, సివిల్, చెక్ బౌన్స్, కుటుంబ, ప్రీలిటిగెంట్ సమస్యలకు పరిష్కారం పొందాలని న్యా యాధికారి వివరించారు.

10 మద్యం బాటిళ్లు స్వాధీనం

అద్దంకి, జూన్ 15 : మండలంలోని ధేనువకొండలో అక్ర మంగా నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లను ఎస్ఈబీ అధికారులు స్వాధీనం చేసుకొని ఒకరి ని అదుపులోకి తీసుకున్నారు. ధేనువకొండలో తేలుకట్టు వెంకట్రావు వద్ద 10 మద్యం బాటిళ్లను శనివారం స్వాధీనం చేసుకొని, వెంకటరావును అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ సైమన్ తెలిపారు.

సమస్యలకు శాశ్వత పరిష్కారం

దేశాయిపేట(చీరాలటౌన్), జూన్ 15 : చీరాల నియోజకవర్గ ప్రజల సమస్యలు ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యతోనే పరిష్కారమవుతాయని పలువురు కూటమి నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారం సమయంలో వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ నవజ్యోతి కాలనీకు చెందిన సుమారు 60 కుటుంబాలు తాగునీటి సమస్యను ఎమ్మెల్యే కుమారుడు మహేంద్రనాథ్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన యువనాయకులు సుమారు రూ.50 వేలు తన సొంత నిధులతో రెండు వీధులకు సంబంధించి మంచినీటి పైపులను శనివారం నిర్మాణాలు చేయించారు. దీంతో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు సిద్ధి బుచ్చేశ్వరరావు, వీరభద్రయ్య, రఫీ, గుత్తి ప్రసాద్, హకీమ్, అర్జున్ పాల్గొని కొళాయిలు ప్రారంభించగా నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కొళాయిని ప్రారంభిస్తున్న నేతలు

నేటి నుంచి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

11 రోజులపాటు నిర్వహణ

సింగరాయకొండ, జూన్ 15 : దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధిగాంచిన పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధమైంది. ఆదివారం రాత్రి అంకుర్పాణ చేయనున్నారు. 11 రోజులపా టు ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

బ్రహ్మోత్సవాలకు ఆదివారం రాత్రి అంకుర్పారణ చేస్తారు. 17వ తేదీన ధ్వజారోహణ, చంద్రప్రభ వాహనం, 18న సూర్యప్రభ వాహనం, హంసవాహనంపై స్వామివారిని ఊరేగిస్తారు.



గంగవరం దారిని రెండులైన్లుగా మార్చాలి

పురందేశ్వరికి బీజేపీ నేతల వినతి

ఇంకొల్లు, జూన్ 15 : ఇంకొల్లు నుంచి గంగవరం మీదుగా పంగులూరు వరకు ప్రస్తుతం ఉన్న రహదారిని రెండు లైన్ల రహదారిగా మార్చాలని బాపట్ల జిల్లా కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు కొల్లూరి హరిబాబుతో పాటు బీజేపీ మండల నాయకులు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి విన్నవించారు. ఇంకొల్లు - ముప్పవరం ఆర్‌అండ్‌బీ రహదారిలో పంగులూరు నుంచి హైవే వరకు రెండు రెండువరుసల రహదారిగా అభివృద్ధి చేసారని, పంగులూరు- ఇంకొల్లు వరకు కూడా రెండు లైన్ల రహదారిగా అభివృద్ధి చేస్తే సౌకర్యవంతంగా ఉంటుందని ఆమె దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఇంకొల్లు - పంగులూరు వరకు ఈ రహదిరి ప్రస్తుతం గుంట మయమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, విద్యా సంస్థలు ఉన్న ఈ రోడ్డులో ఆరు వాగు చిన్నపాటి వర్షానికి పొంగి ప్రవహించినప్పుడు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పురందేశ్వరికి విన్నంచారు. సమస్యలను లిఖితపూర్వకంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని సమస్య పరిష్కరించేందుకు సానుకూలంగా స్పందించినట్లు కలిసిన నాయకులు తెలిపారు.

పింఛన్ నిలిపివేత ఆరోపణపై విచారణ

సిబ్బందిపై చర్యలకు గ్రామస్థుల డిమాండ్

పంగులూరు, జూన్ 15 : రామకూరు గ్రామంలో మిరయాల నాగరాజుకు మంజూరైన వితంతు పింఛన్ అందకుండా చేసిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అందిన సమాచారం మేరకు 2023 జనవరి 31న గ్రామానికి చెందిన మిరియాల జానకిరామయ్య మృతి చెందగా, ఆమె భార్య వితంతు పింఛన్ కోసం సచివాలయంలో దరకాస్తు చేసుకున్నారు. అర్హత గుర్తించిన అధికారులు మిరియాల నాగరాజకు 2024 జనవరిలో పింఛన్ మంజూరు చేశారు. పింఛన్ కోసం సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్‌ను తరచూ కలిసిన నాగరాజకు మంజూరైన పింఛన్‌కు సంబంధించి ఈకేవైసీ చేయకుండా కాలయాపన చేయడంతో పాటు శాశ్వతంగా వలస పోయినట్లు పైఅధికారులకు సమాచారం ఇచ్చినట్లు సమాచారం. ఈ విషయమై మిరియాల నాగరాజ ఎంపీడీవో మ్యాత్యూబాబును సంప్రదించగా ఆయన వెల్ఫేర్ అసిస్టెంట్‌ను వివరణ కోరేందుకు వెళ్లారు. తనను వివరణ కోరేందుకు మెమో జారీ చేసేందుకు వెళ్లిన ఎంపీడీవో ఇతర కార్యాలయ సిబ్బందిపై ఎస్సీ యాక్ట్ కింద కేసు పెడతాననడంతో ఎంపీడీవో ఈ విషయంపై సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన సదరు అధికారి అద్దంకి ఏఎస్‌డబ్ల్యూవోను విచారణాధికారిగా నియమించారు. విచారణ పూర్తయి సదరు అధికారి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారని అయినా నేటికీ చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. నాలుగు నెలల పింఛన్ లబ్ధిదారుకి అందకుండా చేసిన వెల్ఫేర్ అసిస్టెంట్ అశోక్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని, నాగరాజుకు న్యాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



మాట్లాడుతున్న చీరాల ఏడీఏ ఎఫ్రాయియ్

విత్తన ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి

చినగంజాం, జూన్ 15 : వర్షాలు కురిసి అనుకూల వాతావరణంలో సాగుకు సిద్ధమవుతున్న రైతులు విత్తనాల ఎంపికలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని చీరాల, బాపట్ల ఏడీఏలు బీ ఎఫ్రాయియ్, టి.రత్నకుమారి అన్నారు. వ్యవసాయ కార్యాలయంలో ఖరీఫ్ సాగుకు సమాయత్తంపై గ్రామ వ్యవసాయ సహాయకులకు, విత్తన ఎరువుల షాపు డీలర్లకు శనివారం జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. వ్యవసాయాధికారి కే.భాస్కరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రత్నకుమారి మాట్లాడుతూ భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులు వేసుకోవాలని సూచించారు. విత్తనాలు లైసెన్స్ కలిగిన దుకాణాలలో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి తప్పనిసరిగా కొనుగోలు రశీదు పొందాలన్నారు. పీఎం కిసాన్ ఈకేవైసీ పెండింగ్ ఉన్న రైతులు త్వరితగతిన ఈకేవైసీ చేయించాలని తెలిపారు. ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు కచ్చితమైన ధరలకే విక్రయించాలని చీరాల ఏడీఏ ఆదేశించారు. విత్తనాలు అమ్మడానికి ముందే మొలకశాతం 90శాతం ఉండాలని సూచించారు. పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యతను గురించి తెలియజేసి వరినేలలో సేంద్రియ కర్బనం పెంపొందించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌బీకే సిబ్బంది, విత్తనాలు, ఎరువుల, పురుగు మందుల డీలర్లు పాల్గొన్నారు.

శింగరకొండకు జనసేన నేతల పాదయాత్ర

మద్దిపాడు జూన్ 15: ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్ విజయం సాధించడంతో శనివారం మద్దిపాడులో జనసేన పార్టీ నాయకులు శింగరకొండకు మొక్కు తీర్చుకునేందుకు పాదయాత్ర చేపట్టారు. జనసేన పార్టీ కార్యాలయం వద్ద మండలాధ్యక్షుడు నున్నా బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పాదయాత్రను ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే విజయ్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే బీఎన్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం పాటుపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు మండవ జయంత్‌బాబు, మాజీ సర్పంచ్ ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు కడియాల రఘుబాబు, ఆర్ఎం.వెంకటేశ్వర్లు, దమ్ము సురేష్, ఎంపీటీసీ సభ్యురాలు దుర్గభవాని పాల్గొన్నారు.

పిల్లలను బడిలో చేర్పించాలి

అద్దంకిటౌన్, మే 15 : బడి వయస్సు పిల్లందరినీ బడిలో చేర్పించాలని ప్రభుత్వం పలు శాఖల సమన్వయంతో జూలై 11వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందని ఎంఈవోలు గంగాధరరావు, బీ సుధాకరరావు తెలిపారు. శనివారం పట్టణంలోని శ్రీ ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా బాలికోత్సవాన్ని హెచ్‌ఎం శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవోలు మాట్లాడుతూ వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పార్ట్‌టైం బోధకులు, సీఆర్పీలు సమన్వయంలో బడి వయస్సుగల చిన్నారులను గుర్తించి వారిని బడిలో చేర్పించాలన్నారు. సీడీపీవో కృష్ణకుమారి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో ప్రథమ స్థానంలో నిలవాలని, మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గత ఏడాది పదివ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన పూజిత(571)కి బహుమతిని ఎంఈవో అందజేశారు. ఇంగ్లీష్‌లో ఎక్కువ మార్కులు సాధించిన మరో ముగ్గురు విద్యార్థినులకు ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు ముక్కు పుడకలను అందజేశారు.



విద్యార్థినికి బహుమతిని అందిస్తున్న ఎంఈవో

'నేనూ బడికి పోతా'ను విజయవంతం చేయాలి

మార్టూరు : బడిఈడు పిల్లలందరూ పాఠశాలలో చేరేలా బడికి పోతా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈవో వస్రాంనాయక్ కోరారు. శనివారం విద్యా శాఖ కార్యాలయంలో సీఆర్పీలు వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రానున్న విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరు పెరిగే విధంగా అందరూ కృషి చేయాలని ఎంఈవో కోరారు. ప్రతి ఇంటా సర్వే చేపట్టి ప్రతి పాఠశాలలో హాజరు శాతం పెరిగే విధంగా కృషి చేయాలన్నారు. వచ్చే నెల 12వ తేదీ వరకు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. సమావేశంలో మండల పరిషత్ ఏవో బసవరాణి ఎంఈవో ప్రేమలత, సీఆర్పీలు రామారావు రమేష్ పాల్గొన్నారు.

కారంచేడు (పర్చూరు) : బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించి వారి భవిష్యత్‌కు దోహదపడాలని కారంచేడు ఎంఈవో ఎం వీవీ సత్యనారాయణ అన్నారు. బడికి పోతా కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయా ఆయా పాఠశాలల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభు త్వ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులు తదితర అంశాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి బడి బయట ఉన్న చిన్నారులను బడిలో చేర్పించాలన్నారు. దీనికి వలంటీర్లు, గ్రామస్థులు, తల్లిదండ్రుల సహకారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఐ, ఎస్ఐకి ప్రశంసాపత్రం అందజేత

మార్టూరు, జూన్ 15 : అసెంబ్లీ ఎన్నికల విధి నిర్వహణలో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో ప్రతిభ చూపిన పోలీసు అధికారులకు శుక్రవారం ఎస్పీ వకుల్ జిందాల్ ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేశారు. అందులో భాగంగా మార్టూరు సీఐ రాజశేఖర్ రెడ్డికి, యద్దనపూడి ఎస్ఐ జీవీ చౌదరికి ఎస్పీ జిందాల్ బాపట్లలో అభినందించి సత్కరించారు.



సీఐ, ఎస్ఐలకు జ్ఞాపికలను అందజేస్తున్న ఎస్పీ

ఎస్ఐ తిరుపతిరావు అవార్డు

పంగులూరు : ఎస్ఐ కేకే తిరుపతిరావు ఎస్పీ వకుల్ జిందాల్ నుంచి అవార్డ్‌ను అందుకున్నారు. సార్వత్రిక ఎన్నికలలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా విధులు నిర్వహించిన సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ ఎస్ఐ తిరుపతిరావుకు అవార్డ్‌తో పాటు ప్రశంసాపత్రం అందచేశారు.

స్టాక్ రిజిస్టర్లపై ఏవో ధ్రువీకరణ తప్పనిసరి



డీలర్లకు శిక్షణ ఇస్తున్న వ్యవసాయాధికారులు

పంగులూరు, జూన్ 15 : మండలంలోని ఇన్‌పుట్ డీలర్లు స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్‌లపై విధిగా ఏవో ధ్రువీకరణ తీసుకోవాలని ఏడీఏ కేవీ శ్రీనివాసరావు ఆదేశించారు. వెలుగు కార్యాలయంలో ఆర్‌బీకే సిబ్బంది, ఇన్‌పుట్ డీలర్ల శిక్షణ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఏవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఎరువుల దుకాణదారుడు తమ విక్రయ కేంద్రానికి సంబంధించిన పేరు, డోర్ నెంబర్‌తో పాటు, స్టాక్ వివరాలు వాటి ధరలను నేమ్ బోర్డులో ప్రదర్శించాన్నారు. ఆర్‌బీకే సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి మట్టి నమూనాలు, వాటి ప్రయోజనాలు రైతులకు తెలియజేయాలన్నారు. పచ్చిరొట్ట ఎరువు విత్తనాలను సకాలంలో అందజేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యాలయ టెక్నికల్ ఏవో తిరుమలరావు, డీలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

విత్తన విక్రయాల తనిఖీ

పంగులూరు, జూన్ 15 : మూల విత్తనాలకు సంబంధించి ధ్రువపత్రం సరిలేకపోవడంతో పత్తి విత్తన విక్రయాలను నిలుపు చేయాలని ఇంటర్నల్ స్క్వాడ్ ఏడీఏ ఎస్.రామ్మోహనరావు పంగులూరులోని మనగ్రోమోర్ కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. మండలంలోని విత్తన విక్రయ దుకాణాలలో ఇంటర్నల్ స్క్వాడ్ ఏడీఏ ఎస్.రామ్మోహనరావు తన సిబ్బందితో కలసి శనివారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. అమ్మకాలు నిలుపు చేసిన విత్తనాల విలువ 25 వేల 920 రూపాయలుగా నిర్ధారించారు. ఈ తనిఖీలో ఏవో సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు యూనిఫాం అందజేత



యూనిఫాంలను అందజేస్తున్న ఎన్‌సీసీ అధికారి

ఇంకొల్లు, జూన్ 15 : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 23వ ఆంధ్రబెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సునీల్‌గౌతమ్ ఆదేశాల మేరకు ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు యూనిఫాం మెటీరియల్‌ను అందజేశారు. ఒకొక్కరికీ రూ.3800 విలువైన యూనిఫాం మెటీరియల్‌ను ఎన్‌సీసీ అధికారి ఎ.శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో 30మంది క్యాడెట్స్‌కు శనివారం పంపిణీ చేసారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు టి.ఆదినారాయణ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

డిప్లమో కోర్స్‌లకు దరఖాస్తులు చేసుకోవాలి

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 15: వెంకటగిరిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజీలో డిప్లమో కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి ఉన్న యువతీ యువకులు ఈనెల 20లోపు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు బీ ఉదయ్‌కుమార్ శనివారం తెలిపారు. ఇంటర్ ఎంపీసీ, పదో తరగతితో పాటు ఐటీఐ రెండేళ్ల పాటు ఉత్తీర్ణులైన విద్యార్థులకు నేరుగా డిప్లమో ద్వితీయ సంవత్సరం ప్రవేశం ఉంటుందన్నారు. ప్రథమ సంవత్సరంలో నెలకు రూ.వెయ్యి, ద్వితీయ రూ.1100, తృతీయ సంవత్సరంలో రూ.1200 చొప్పున ఉపకార వేతనం ఉంటుందని పేర్కొన్నారు.